అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 272 | 13-11-2025 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00

### వారిని చట్టం ముందు

# ఉంచుతాం

- ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ
- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ

2 లో..





ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడు పరామర్శి ంచారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని అభిలషించారు. వైద్యులు, అధికారులతో మాట్లాడారు. బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని రాక కోసం ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద మీడియా వేచి ఉండటంతో ఆయన ఆసుపత్రిలో వెనుక వైపునున్న ప్రత్యేక గేటు ద్వారా లోపలకు వెళ్లారు.

### మేడారంలో మంత్రుల

# పర్యటన

- పనులను పర్యవేక్షించిన మంత్రులు
- భక్తులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తికి చర్యలు

2 లో..



మేడారంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పది కోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. మేడారంలో తెలంగాణ మంత్రులు పర్యటించారు. బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ మేడారం చేరుకుని... అక్కడి పునర్నిర్మాణ పనులను పరిశీలించారు.

2



## పేలుడు ఘటనపై ముమ్మర దర్యాప్తు

- అక్టోబర్29న కారును కొన్న డాక్టర్ నబీ
- గత 11 రోజులుగా అండర్ గ్రౌండ్‌లో కారు

### బిఆర్ఎస్, కాంగ్రెస్

# దొందూదొందే

- ఇరు పార్టీల పాలనలో నల్లగొండకు అన్యాయం
- కృష్ణాజలాలు అందించడంలో రెండు ప్రభుత్వాలు విఫలం
- ఆస్పత్రిలో కనీస వసతులు కల్పించలేక పోయారు
- జాగృతిజనం బాటలో కవిత ఘాటు విమర్శలు



తెలంగాణ వచ్చాక కూడా నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలు అందలేదని నల్లగొండ జిల్లా కేంద్రంలో కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నల్లగొండ జిల్లాకు సాగు నీరు అందించడంలో విఫలం అయ్యాయి. ప్రభుత్వాలను అడిగేందుకు, నిలదీసేందుకే జాగృతి జనం బాట చేపట్టామని అన్నారు. జాగృతి జనం బాట'లో భాగంగా నల్లగొండ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో తన ఫ్లెక్సీలను తొలగించడంపై స్పందించారు. ఫ్లెక్సీలు తొలగించడానికి కవిత తప్పు పట్టారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పెద్ద మంత్రి అనుకున్నా అని విమర్శించారు.

వార్త 2లో

## ఆత్మాహుతి దాడిలో మరో కారు

### గుర్తించిన కారు కోసం గాలింపు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఎర్రకోట దగ్గర పేలుడు ఘటనపై దర్యాప్తు ముమ్మరమైంది. ఈ ఆత్మాహుతి దాడి ఘటనలో ముష్కరులు మరో కారును కూడా ఉపయోగించినట్టు నిఘా సంస్థలు కనిపెట్టాయి. వీరు ఉపయోగించినట్టు భావిస్తున్న ఎరుపురంగు ఎకోస్పోర్ట్ కారు కోసం పోలీసులు ప్రస్తుతం గాలిస్తున్నారు. ఈ కారు డాక్టర్ ఉమర్ పేరుతో రిజిస్టర్ అయిందని, కారు నెంబర్ డిఎల్ 10సికె 0458 అని నిఘా సంస్థలు గుర్తించాయి. దీంతో అన్ని పోలీస్ స్టేషన్లు, పోలీస్ పోస్టులు, బోర్డర్ చెక్‌పాయింట్లను పోలీసులు అప్రమత్తం చేశారు. ఢిల్లీ పేలుడు ఘటనతో సంబంధం ఉన్న జైష్ మాడ్యూల్ నుంచి పోలీసులు రాబట్టిన సమాచారం ప్రకారం టెర్రర్ ఆపరేటివ్స్ అయిన డాక్టర్ ఉమర్, అమీర్‌లు ఢిల్లీ నుంచి మరో రెండు కార్లు సేకరించినట్టు బయటపడింది. ఉగ్ర కుట్రలో ఈ కార్లను ఉపయోగించినట్టు అనుమానిస్తున్నారు.

### బాంబు పేలుళ్లపై విమర్శలు

# అర్థరహితం

## సోషల్ మీడియా విమర్శలపై మండిపడ్డ ఎంపి

వార్త 2లో




ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల ఘటనని పలువురు ప్రముఖులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి పలువురు సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలుపుతున్నారు.

### పాడి కౌశిక్ రెడ్డిపై

# పోలీస్ కేసు



హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

మధురానగర్ పీఎస్‌లో పాడి కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం ఎన్నికల సందర్భంగా యూసఫ్ గూడ వద్ద కౌశిక్ రెడ్డి హల్చల్ చేశారు. తన అనుచరులతో కలిసి మహమ్మద్ ఫంక్షన్ హాల్లోకి కౌశిక్ రెడ్డి దూసుకెళ్లారు. పోలీసులు వద్దని చెప్పినా వినకుండా కౌశిక్ రెడ్డి లోపలికి నెట్టుకెళ్లారు. దీంతో ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారంటూ కౌశిక్ పై కేసు నమోదయింది. ట్రేస్ పాస్‌తో పాటు న్యూసెన్స్ కేసును కూడా మధురానగర్ పోలీసులు నమోదు చేశారు.



## బెట్టింగ్ యాప్‌ల కేసు

- సిఐడి విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్
- బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని పిలుపు

వార్త 2లో

## కాళేశ్వరంపై విచారణ జనవరికి వాయిదా

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

కాళేశ్వరం కమిషన్‌పై విచారణను హైకోర్టు జనవరి రెండో వారానికి వాయిదా వేసింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువు ఇచ్చింది. ప్రభుత్వ కౌంటర్‌కు సమాధానం ఇచ్చేందుకు పిటిషనర్లకు మరో 3 వారాలు గడువు ఇచ్చింది. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, స్మితా సబర్వాల్, ఎస్కే జోషికి 3 వారాల గడువు ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం.. అప్పటివరకు మధ్యంతర ఉత్తర్వులు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కాళేశ్వరం కమిషన్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని గతంలో హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ వ్యవహారంలో ప్రభుత్వం సిబిఐ విచారణకు ఆదేశించింది. అయితే ఇంతవరకు సిబిఐ రంగంలోకి దిగలేదు. దీనిపై ఇటీవలే సిఎం రేవంత్ రెడ్డి కూడా విమర్శలు సంధించారు.

## నటుడు నాగార్జునపై వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నా

### లెంపలు వేసుకున్న కొండా సురేఖ

హైదరాబాద్,అక్షరకలం ప్రతినిధి



ప్రముఖ నటుడు నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలను మంత్రి కొండా సురేఖ వెనక్కి తీసుకున్నారు. తాను చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానన్నారు. ఈ మేరకు ఆమె ఓ పోస్టు పెట్టారు. నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా అని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ దొందూదొందే

## ఇరు పార్టీల పాలనలో నల్లగొండకు అన్యాయం

## కృష్ణాజలాలు అందించడంలో రెండు ప్రభుత్వాలు విఫలం

## ఆస్పత్రిలో కనీస వసతులు కల్పించలేక పోయారు

## జాగృతిజనం బాటలో కవిత ఘాటు విమర్శలు

నల్లగొండ, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణ వచ్చాక కూడా నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలు అందలేదని నల్లగొండ జిల్లా కేంద్రంలో కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడుతూ అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నల్లగొండ జిల్లాకు సాగునీరు అందించడంలో విఫలం అయ్యాయి. ప్రభుత్వాలను అడిగేందుకు, నిలదీసేందుకే జాగృతి జనం బాట చేపట్టామని అన్నారు. జాగృతి జనం బాట'లో భాగంగా నల్లగొండ జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలో తన ప్లెక్సీలను తొలగించడంపై స్పందించారు. ప్లెక్సీలు తొలగించడానికి కవిత తప్పు పట్టారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పెద్ద మంత్రి అనుకున్నా అని విమర్శించారు. ప్రజా సమస్యలు ప్రస్తావిస్తే.. ప్లెక్సీలు తొలగిస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను తాను ప్రస్తావిస్తున్నా అని, చేతనైతే ప్రభుత్వం సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. నల్లగొండకు కల్వకుంట్ల కవిత రానున్న నేపథ్యంలో ఆమె అభిమానులు కటౌట్‌లు, ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన కటౌట్‌లు, ప్లెక్సీలను మున్సిపల్ సిబ్బంది తొలగించింది. ? 'సుంకిశాల లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఎస్ఎల్‌బీసీ ఘటనపై విచారణ జరగాలి. నాగార్జున సాగర్ ఎడమ కాలువను రాష్ట్ర ప్రభుత్వం తమ అధీనంలోకి తీసుకోవాలి. కృష్ణా జలాలను నల్లగొండకు తీసుకురాకపోతే.. భూ నిర్వాసితులతో ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తాం' అని అన్నారు. 'బీఆర్ఎస్‌ను తిట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అయినా కూడా కాంగ్రెస్ అదే నిర్లక్ష్యం చేస్తుంది. సీఎం ఆదేశాలను కలెక్టర్‌లు పట్టించుకోవడం లేదు. మా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఎపిడ్యూరల్ మెడిసిన్ అందివ్వకపోవడం బాధ అనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎపిడ్యూరల్ మెడిసిన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ భూములను స్వాధీనం చేసుకోవాలి. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ఎప్పుడు అందుబాటులోకి తీసుకువస్తారో సీఎం చెప్పాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని కవిత విమర్శించారు.గత 12 ఏళ్లలో పూర్తి స్థాయిలో జిల్లాకు కృష్ణా





జలాలు అందాయో లేదో ఆలోచించాలని అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట అనలేదని.. ప్రాజెక్టుల పరిశీలనలో తాము వెళ్తే నిర్వాసితులు కన్నీరు పెడుతున్నారన్నారు. ఇదేనా బంగారు తెలంగాణ అని ప్రశ్నించారు. నల్గొండ జీజీహెచ్ మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవన్నారు. ఐసీయూలో ఒక్కో బెడ్‌కు ఇద్దరిని పడుకోబెడుతున్నారని తెలిపారు. ప్రసవ సమయంలో ఇచ్చే ఎపిడ్యూరల్ మందు లేకపోవడం బాధాకరమని కవిత అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఎప్పుడు పూర్తి అవుతుందని ప్రశ్నించారు. భూదాన్ భూములు ఎందుకు వెనక్కి తీసుకోలేదని నిలదీశారు. నాగార్జున సాగర్ రైట్ బ్యాంక్ ఏపీ చేతిలో ఉందని.. లెఫ్ట్ బ్యాంక్ పూర్తిగా సెంట్రల్ చేతులో పెట్టారన్నారు. సామాజిక తెలంగాణ రావాల్సి ఉందని... అందుకోసం తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు. 20 శాతం తేమ ఉన్నా పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బందులు పెడుతోన్న నిబంధనలను సడలించాలన్నారు. కాగా.. నల్గొండ పట్టణంలో పర్యటించిన కవిత.. .జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి రోగులతో మాట్లాడారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అయితే కవిత పర్యటన నేపథ్యంలో నల్గొండలో హోర్డింగ్‌లు, ప్లెక్సీలను జాగృతి నాయకులు ఏర్పాటు చేశారు. కానీ రాత్రికి రాత్రే హోర్డింగ్‌లు, ప్లెక్సీలను మున్సిపల్ అధికారులు తొలగించారు. దీనిపై కవిత స్పందిస్తూ.. నల్గొండలో కోమటిరెడ్డికి తనకు పంచాయతీ లేదని.. కానీ తన ప్లెక్సీలు తొలగించారని మండిపడ్డారు. అరెస్టు చేసిన జాగృతి నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై స్పందించేందుకు నల్గొండ వచ్చానని... పాలిటిక్స్ చేసేటప్పుడు గట్టి వాళ్లనే జాగృతి పోటీలో నిలబెడుతోందని అన్నారు. జాగృతి నాయకులతో పెట్టుకున్నోళ్లు బాగుపడలేదని కవిత వ్యాఖ్యలు చేశారు.

# పేలుడు ఘటనపై ముమ్మర దర్యాప్తు

## అక్టోబర్29న కారును కొన్న డాక్టర్ నబీ

## గత 11 రోజులుగా అండర్ గ్రౌండ్‌లో కారు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఢిల్లీ పేలుడు ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోంది. ఎర్రకోటకు అతి సమీపంలో పేలిన ఐ20 కారును డాక్టర్ ఉమర్ నబీ.. బ్లాస్ట్‌కు పది రోజుల ముందు కొనుగోలు చేశాడని దర్యాప్తు చేస్తున్న వర్గాలు వెల్లడించాయి. అక్టోబర్ 29న దానిని కొనుగోలు చేసిన అతడు.. వెంటనే దానికి కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాన్ని తీసుకున్నాడు. ఆ తర్వాత అతడు అండర్‌గ్రౌండ్‌కు వెళ్లిపోయాడని, అప్పటినుంచి కారు ఎక్కడ ఉందో కచ్చితంగా తెలియడం లేదు. సోషల్ మీడియాలో మాత్రం అల్ ఫలాహ్ విశ్వవిద్యాలయం వద్ద ఉన్నట్లు ప్రచారం జరిగింది. కానీ, ఫరీదాబాద్ పోలీసుల వాదన దీనికి భిన్నంగా ఉంది. కారు గత 10-11 రోజులుగా అక్కడలేదని వారు చెబుతున్నారు. ఇక కాలుష్య నియంత్రణ ధ్రువీకరణపత్రం తీసుకునే సమయంలో ముగ్గురు వ్యక్తులు కారు నుంచి బయటకు వచ్చారు. వారు ఎవరనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. మరోవైపు, వరుసగా తన సహచరులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఆందోళనకు గురైన ఉమర్ నవంబర్ 10న ఆ కారు తీసుకొని, ఢిల్లీ వైపు వెళ్లాడని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

# వారిని చట్టం ముందు ఉంచుతాం





## ఢిల్లీ చేరుకున్న ప్రధాని మోడీ

## ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఢిల్లీ పేలుడు ఘటనలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బుధవారంనాడు పరామర్శించారు. రెండ్రోజుల భూటాన్ పర్యటన ముగించుకుని వచ్చిన ప్రధాని ఆ వెంటనే లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి వెళ్లారు. బాధితులతో నేరుగా మాట్లాడి త్వరగా కోలుకోవాలని అభిలషించారు. వైద్యులు, అధికారులతో మాట్లాడారు. బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రధాని రాక కోసం ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద మీడియా వేచి ఉండటంతో ఆయన ఆసుపత్రిలో వెనుక వైపునున్న ప్రత్యేక గేటు ద్వారా లోపలకు వెళ్లారు. ఢిల్లీలో పేలుడుకు బాధ్యులైన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని, వారిని చట్టం ముందు ఉంచుతామని పేలుడు ఘటన అనంతరం మోదీ స్పష్టం చేశారు. ఢిల్లీ పేలుడు దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఎన్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఆసపత్రికి చేరుకున్న వెంటనే చికిత్స పొందుతున్న వారిని నేరుగా పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పారు.

# మేడారంలో మంత్రుల పర్యటన

## పనులను పర్యవేక్షించిన మంత్రులు

## భక్తులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తికి చర్యలు

ములుగు, అక్షరకలం ప్రతినిధి



మేడారంలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా నిర్మాణ పనులు జరుగుతున్నాయని.. అనుకున్న సమయానికి పనులు పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పదికోట్ల మంది భక్తులు వచ్చినా దర్శనానికి ఇబ్బందులు లేకుండా పనులు చేస్తున్నామని తెలిపారు. మేడారంలో తెలంగాణ మంత్రులు పర్యటించారు. బుధవారం మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ మేడారం చేరుకుని... అక్కడి పునర్నిర్మాణ పనులను









పరిశీలించారు. ఆపై వనదేవతలను దర్శించుకున్నారు. అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడారు. ఆదివాసీల మనోభావాలను గౌరవిస్తూ పనులు చేస్తున్నామని... ఆదివాసీ పూజారుల ఆలోచనతోనే పనులు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. గతంలో మేడారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని.. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాక మేడారం అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని.. దీనిపై కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కలిసి ప్రధాన మంత్రిని నరేంద్ర మోడీని ఒప్పించాలని మంత్రి సీతక్క కోరారు. మేడారం మహాజాతర నాటికి పనులు పూర్తవుతాయని.. జాతర నాటికి పనులు పూర్తి చేస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. మేడారం అంటే తమ బంధం, భక్తి, భావోద్వేగం, బాధ్యత అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. మేడారంలో పది తరాలకు సరిపడ అభివృద్ధి చేస్తామన్నారు. దీక్షతో, బాధ్యతతో జాతరనాటికి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దేవుడిపై రాజకీయాలు చేయొద్దని హితవుపలికారు. గతంలో వేసిన షెడ్లను తొలగించి పక్కకు పెట్టామన్నారు. మేడారంలో ఎలాంటి ప్రతిమలు లేకపోయినా కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారన్నారు. సమ్మక్క - సారలమ్మ ఆదివాసీల అస్థిత్వానికి సంకేతమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.----------------

# బెట్టింగ్ యాప్‌ల కేసు

## సిఐడి విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్

## బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని పిలుపు

హైదరాబాద్ క్షరకలం ప్రతినిధి

బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన కేసులో సీఐడీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే హీరో విజయ్ దేవర కొండను విచారించిన సీఐడీ.. బుధవారం మరో నటుడు ప్రకాశ్ రాజ్ ను ప్రశ్నించింది. ప్రకాశ్ రాజ్ రెండోసారి బెట్టింగ్ యాప్స్ కేసులో సీఐడీ ముందుకు విచారణకు వచ్చాడు. ఇందులో సీఐడీ అనేక ప్రశ్నలు వేసింది. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కంటెంట్ ఎలా వచ్చింది, డబ్బులు ఎవరు ఇచ్చారు, ఎలా ఇచ్చారు, వాటిని ఏం చేశారు అనే కోణంలో అధికారులు ప్రశ్నించారు. దీనిపై ప్రకాశ్ రాజ్ స్పందిస్తూ.. తాను 2016లో జంగిల్ రమ్మీ యాప్ ను ప్రమోట్ చేశానని.. 2017లో బెట్టింగ్ యాప్స్ నిషేధిస్తూ చట్టం తెచ్చిన తర్వాత ప్రమోట్ చేయడం ఆపేశానంటూ తెలిపాడు. బెట్టింగ్ యాప్స్ వల్ల ఇంత మంది ఎఫెక్ట్ అవుతారని అప్పుడు తనకు అవగాహన లేక చేశానని.. తెలిసిన తర్వాత ఎవరూ వాటి జోలికి వెళ్లొద్దని జూనియర్లకు చెబుతున్నట్టు ప్రకాశ్ రాజ్ వెల్లడించాడు. విచారణ అనంతరం ప్రకాశ్ రాజ్ మీడియాతో మాట్లాడారు. 2016లో ఓ బెట్టింగ్ యాప్ ప్రమోషన్ చేశా. ఆ యాప్.. 2017లో గేమింగ్ యాప్‌గా రూపాంతరం చెందింది. నా ఒప్పందాన్ని అప్పుడు రద్దు చేసుకున్నా. తెలిసి చేసినా.. తెలియక చేసినా తప్పే కాబట్టి దీనిపై నేను క్షమాపణ కోరుతున్నా. సిట్ అధికారులకు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు, డాక్యుమెంట్స్, బ్యాంకు లావాదేవీలు అందజేశా. ఎంతోమంది యువత బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్నారు. వారి కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయి. కష్టపడితేనే ప్రతిఫలం ఉంటుంది.. కష్టపడితేనే డబ్బులు వస్తాయి కాబట్టీ అందరం కష్టపడి పని చేసుకుందాం. ఈ విషయంలో నన్ను క్షమించాలి. భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు చేయనని ప్రకాశ్ రాజ్ తెలిపారు. బెట్టింగ్ యాప్‌లకు సినీతారలు, సెలబ్రిటీలు ప్రచారం కల్పించడంతో పలువురు యువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు ఠాణాల్లో కేసులు నమోదవడంతో వాటి విచారణకు సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్‌తోపాటు సినీనటులు రాణా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. అయితే సీఐడీ మాత్రం తెలిసి చేసినా, తెలియక చేసినా సరే తప్పే అని.. చర్యలు తప్పవని చెబుతోంది. గతంలో కూడా ప్రకాశ్ ఓ సారి విచారణకు వచ్చాడు. పంజాగుట్ట, మియాపూర్, సైబరాబాద్ లో ఆయనపై కేసులు నమోదయ్యాయి. వాటన్నింటినీ సీఐడీకి బదిలీ చేశారు అధికారులు. త్వరలోనే మంచు లక్ష్మి, రానా కూడా సీఐడీ విచారణకు రాబోతున్నట్టు తెలుస్తోంది.

# కర్నూలు చేరుకున్న గవర్నర్‌కు ఘనస్వాగతం

కర్నూలు,

కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్ కి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కి బుధవారం ప్రజా ప్రతినిధులు ఆత్మీయ స్వాగతం పలికారు. విజయవాడ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ నుండి ప్రత్యేక విమానంలో బయలుదేరి కర్నూలు ఎయిర్పోర్ట్ కి ఉదయం 11 గంటలకు విచ్చేసిన గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే కర్నూలు ఘనంగా స్వాగతం పలికారు.

# 26/11 ముంబయి దాడుల తరహాల పేలుళ్లకు కుట్ర

## భారీగా పేలుడు పదార్థాలు సిద్ధం చేస్తున్న ఉగ్రవాదులు

## ఢిల్లీ ఎర్రకోట పేలుడుతో తవ్వుతున్నకొద్దీ పలు విషయాలు వెల్లడి

**న్యూఢిల్లీ,**

ఎర్రకోట వద్ద పేలుడు ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు కొనసాగుతోంది. దిల్లీలోని ఎర్రకోట వద్ద పేలుడు ఘటనలో తవ్వే కొద్దీ సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పేలుడుకు కారణమైన వైద్యుల టెర్రర్ మాడ్యూల్ వెనక పాక్ కేంద్రంగా పనిచేస్తోన్న జైషే మహ్మద్ ఉగ్ర ముఠా ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. దిల్లీలో వరుస పేలుళ్ల కోసం ఉగ్రవాదులు జనవరి నుంచి పథక రచన చేస్తున్నట్లు విచారణలో తేలినట్లు సమాచారం. 26/11 ముంబయి దాడుల తరహాలో దేశ రాజధానిలో వరుస పేలుళ్లకు ఉగ్రవాదులు కుట్ర పన్నినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. వీరి టార్గెట్ లిస్ట్‌లో ఎర్రకోటతో పాటు ఇండియా గేట్ వంటి ఇతర ప్రముఖ కట్టడాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇందుకోసం భారీగా బాంబులను కూడా తయారుచేస్తున్నట్లు పేర్కొన్నాయి. ఢిల్లీ పేలుడు కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఇందుకోసం 10 మంది సభ్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసింది.



జమ్మూకశ్మీర్, దిల్లీ, హరియాణా పోలీసుల నుంచి కేసు డైరీలను తీసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేపడుతోంది. నిందితుల కార్యకలాపాలు, వారికి అందిన ఆర్థిక సహకారం గురించి ఆరా తీస్తోంది. ఇందులోభాగంగానే పలు అనుమానితులు, నిందితులను విచారించి వారి నుంచి కూపీ లాగుతున్నారు. ఈ టెర్రర్ మాడ్యూల్ అత్యంత శక్తిమంతమైన 200 ఐఈడీలను సిద్ధం చేసే పనిలో ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. దిల్లీలోని ఎర్రకోట, ఇండియా గేట్, కాన్‌స్టిట్యూషన్ క్లబ్, గౌరీశంకర్ ఆలయం సహ దేశవ్యాప్తంగా పలు రైల్వేస్టేషన్లు, షాపింగ్ మాల్స్ వద్ద పేలుళ్లకు పాల్పడాలని వీరు కుట్ర పన్నుతున్నట్లు తెలిపాయి. ఈ టెర్రర్ మాడ్యూల్‌పై ఇటీవల జమ్మూకశ్మీర్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్, కేంద్ర ఏజెన్సీలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక, దిల్లీలో పేలుడు జరిగిన ప్రాంతం నుంచి 40 నమూనాలను ఫోరెన్సిక్ అధికారులు సేకరించారు. ఇందులో కూడా అమ్మోనియం నైట్రేట్ ఆనవాళ్లతో పాటు అత్యంత శక్తిమంతమైన మరో పేలుడు పదార్థం కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు.

## ఉగ్రకుట్రలో పాల్గొన్న వారంతా వైద్యులే

### టెర్రర్ మాడ్యూల్ వెనక ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్

### పోలీసుల అదుపులో కాశ్మీర్‌కు చెందిన అహ్మద్

**న్యూఢిల్లీ,**

ఫరీదాబాద్‌లో భద్రతాధికారులు నిర్వహించిన ఆపరేషన్‌లో ఉగ్ర కుట్రల్లో భాగమైనవారు వైద్యులని తేలడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. తాజాగా ఈ టెర్రర్ మాడ్యూల్ వెనక ఉన్న ప్రధాన సూత్రధారిని కూడా అధికారులు గుర్తించారు. అతడే ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్. జమ్మూకశ్మీర్ పోలీసులు ఇప్పటికే ఇర్ఫాన్‌ను అరెస్టు చేశారు. అతడి గురించి ఆరాతీయగా.. కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇర్ఫాన్‌ది జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్ ప్రాంతం. వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోయడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. గతంలో అతడు శ్రీనగర్‌లోని ప్రభుత్వ వైద్యకళాశాలలో పారామెడికల్ సిబ్బందిగా పని చేశాడు. నౌగామ్‌లోని ఓ మసీదులో కలిసిన విద్యార్థులతో సంబంధాలు కొనసాగించాడు. పాక్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ నుంచి ప్రేరణ పొందిన ఇర్ఫాన్.. ఫరీదాబాద్‌లోని వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోసినట్లు తెలుస్తోంది. జైషేకు సంబంధించిన వీడియోలను పదేపదే విద్యార్థులకు చూపించినట్లు సమాచారం. ఇంటర్నెట్ కాల్స్‌తో అఫ్గానిస్థాన్‌లోని కొంతమందితో సంప్రదింపులు జరిపినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఉగ్రవాద భావజాలాన్ని విద్యార్థుల్లో అణువణువునా నింపినట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. డాక్టర్ ముజమ్మిల్, ఉమర్‌లు ఈ మిషన్‌లో చురుగ్గా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం మాడ్యూల్‌ను ఇర్ఫాన్ రూపొందించినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. ఈ మాడ్యూల్ బయటపడిన నేపథ్యంలో భయాందోళనకు గురైన ఉమర్ దిల్లీ పేలుడుకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉమర్‌కు ఇర్ఫాన్‌తో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు వెల్లడైంది. ఇక, ఇటీవల అరెస్టయిన డాక్టర్ షాహీన్ ఈ మాడ్యూల్‌కు ఫైనాన్షియర్‌గా ఉన్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి.

## ఢిల్లీ పేలుడులో కీలక మలుపు

### వెలుగులోకి వచ్చిన సిసి టివి దృశ్యాలు

**న్యూఢిల్లీ,**

ఢిల్లీ బాంబ్ పేలుడు యావత్తు దేశాన్ని కలవరపాటుకు గురిచేసింది. ప్రశాంతంగా ఉన్న దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎర్రకోట ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర కారు బ్లాస్ట్ అయింది. పెద్ద ఎత్తున విస్ఫోటనం జరగడంతో ఒక్కసారిగా ఏం జరిగిందో తెలియక ప్రజలు అయోమయానికి గురయ్యారు. అక్కడికక్కడే కొందరు ప్రాణాలు కోల్పోగా.. ఇంకొందరు గాయపడ్డారు. మరికొందరు ప్రాణభయంతో పరుగులు తీశారు. తాజాగా బాంబ్ బ్లాస్టుకు సంబంధించిన సిసి టివి దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. సోమవారం సాయంత్రం 6:50 గంటల ప్రాంతంలో ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నెంబర్–1 సమీపంలో ట్రాఫిక్ సిగ్నల్ ఉంది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఇందులో హ్యుందాయ్ ఐ20 కారు ఒక్కసారిగా పేలిపోయింది. అధిక తీవ్రతతో కూడిన పేలుడు సంభవించింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డు అయ్యింది. సీసీటీవీ ఫుటేజ్ ఈరోజు వెలుగులోకి వచ్చింది. ఇక ఈ పేలుడులో ఇప్పటి వరకు 12 మంది చనిపోగా.. పలువురు గాయపడ్డారు. ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు తీవ్రంగా విచారణ జరుపుతున్నారు. ఇదిలా ఉంటే ఫరీదాబాద్‌లో అరెస్టైన డాక్టర్ ముజమ్మిల్ నుంచి కీలక విషయాలను రాబట్టాయి. ఎర్రకోట దగ్గర జరిగిన దాడి దీపావళి నాడు ప్లాన్ చేసినట్లుగా వర్గాలు పేర్కొన్నాయి. దీపావళి నాడు రద్దీగా ఉన్న ప్రాంతాల్లో దాడి చేయాలని ప్లాన్ చేశామని.. అనంతరం ఆ ప్లాన్ రద్దు చేసుకున్నట్లుగా ముజమ్మిల్ దర్యాప్తు అధికారులకు చెప్పినట్లుగా సమాచారం. ఇక ఈ పవ÷–లాన్‌ను జనవరి 26, 2026న అమలు చేయాలని ప్రణాళిక వేసుకున్నామని.. ఇందులో భాగంగానే ఎర్రకోట చుట్టు పక్కల ప్రాంతాలను గుర్తించినట్లుగా ముజమ్మిల్ పోలీసులకు తెలియజేసినట్లుగా వర్గాలు పేర్కొన్నాయి.

## వరుస దాడులతో ఉక్కిరి బిక్కిరి

### ఒత్తిడి తట్టుకోలేకే ఎర్రకోట వద్ద పేలుళ్లు

### విచారణలో ఆసక్తికర విషయాలు వెల్లడి

**న్యూఢిల్లీ,**

ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటనపై ప్రాథమిక దర్యాప్తులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఢిల్లీ–ఎన్సీఆర్, జమ్మూకశ్మీర్ పుల్వామాలోని పలు ప్రాంతాలలో భద్రతా సంస్థలు ఇటీవల దాడులు జరిపి భారీఎత్తున పేలుడు పదార్థాలను పట్టుకున్నాయి. దీంతో ఉగ్రవాదుల్లో ఒత్తిడి మరింత అధికమైంది. ఈ ఒత్తిడిని ఎదుర్కోలేకనే అనుమానితుడు తొందరపడి బ్లాస్టర్ చేశారని అధికారులు వెల్లడించారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో ఈ నెల 9, 10 తేదీల్లో అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో దాదాపు 3000 కిలోల పేలుడు పదార్థాలు, డిటోనేటర్లు, టైమర్లు సహా పలు బాంబు తయారీ సామగ్రినీ స్వాధీనం చేసుకున్నారు అధికారులు. భద్రతా సంస్థలు వాటిని పట్టుకోవడానికి జరిపిన దాడుల కారణంగా భయాందోళన, నిరాశ కారణంగా పేలుడు సంభవించిందని నిఘా వర్గాలు ప్రాథమికంగా అంచనా వేశాయి. ఈ నేపథ్యంలో బాంబును పూర్తిగా తయారు చేయకుండానే పేలుడుకు పాల్పడినట్టు నిర్ధారణ అవుతోంది. అయితే.. ఈ ఘటనలో పేలుడులో వినియోగించిన పదార్థాలేవో ఇంకా గుర్తించలేదని పోలీసులు తెలిపారు. అనుమానిత మాడ్యూళ్లపై నిఘా వర్గాలు దృష్టి సారించి అరెస్ట్ చేయడం వల్ల ఓ పెద్ద పెను ప్రమాదం తప్పిందంటూ అంచనా వేశారు.

## మా సోదరుడు అమయాకుడు

### ఎవరో అతడిని ఉగ్రకుట్రలో ఇరికించారు

### డాక్టర్ సయ్యద్ అహ్మద్

### మొహియుద్దీన్ సోదరుడి వెల్లడి

**హైదరాబాద్,**

దేశంలో పెను విధ్వంసం సృష్టించేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలపై హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్‌ను గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ఏటీఎస్ పోలీసులు ఆదివారం గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో అరెస్టు చేసారు. మొహియుద్దీన్ అరెస్టుపై కుటుంబ సభ్యులు స్పందించారు. మొహియుద్దీన్ సోదరుడు ఒమర్ ఫారూఖీ మాట్లాడుతూ.. తన సోదరుడు మంచోడని, ఎవరో కావాలనే కుట్రలో ఇరికించారని ఆవేదన వ్యక్తం చేశాడు. తన సోదరుడికి ఉగ్రవాద కార్యకలాపాలతో లింక్స్ ఉన్నట్లు తెలియదని చెప్పాడు. ఒకవేళ తమ సోదరుడు తప్పు చేస్తే కఠినంగా శిక్షించండని ఒమర్ ఫారూఖీ అన్నాడు. చార్మినార్‌లోని రెహమానియా మదర్సాలో మౌలనాగా పనిచేస్తున్న ఒమర్ ఫారూఖీ మాట్లాడుతూ 'మా సోదరుడు మొహియుద్దీన్ ఎవరో ట్రాప్ చేసి ఈ కుట్రలో ఇరికించారు. మా బ్రదర్‌కు ఉగ్రవాద కార్యకలాపాలతో లింక్స్ ఉన్నట్లు మాకు తెలియదు. నవంబర్ 5న బిజినెస్ డీల్ ఉందని చెప్పి ఇంట్లో నుంచి గుజరాత్ బయల్దేరాడు. 9వ తేదీన ఏటీఎస్ వారు నాకు ఫోన్ చేసి మీ సోదరుడికి ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయని, అరెస్ట్ చేశాం అని చెప్పారు. మొహియుద్దీన్ నివాసాన్ని ముట్టొద్దు, 2 రోజుల్లో వచ్చి ఆయన రూమ్‌లో ఉన్న సామగ్రి స్వాధీనం చేసుకుంటాం అని ఏటీఎస్ పోలీస్ చెప్పారు. ఇంటికి ఏటీఎస్ పోలీసులు వచ్చారు, సామాన్లు సీజ్ చేసి తీసుకువెళ్లారు. ఏటీఎస్ అరెస్టు చేసినవారిలో మరో ఇద్దరు ఆజాద్ సులేమాన్ షేక్, మొహమ్మద్ సుహైల్ వారితో మాకు ఎలాంటి లింక్స్ లేవు' అని అన్నాడు. మొహియుద్దీన్ ఆముదం గింజల నుంచి రెసిన్ విషం తయారు చేసినట్లు నిఘా వర్గాల అనుమానించాయి. అందులో వాస్తవం ఏంటో మాకు తెలియదు. ఈ విషాన్ని మంచినీటి వ్యవస్థ, దేవాలయ ప్రసాద నీటిలో కలపాలని కుట్ర జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. పాకిస్తాన్ హ్యాండ్లర్ అబూ ఖదీజా నుంచి టెలిగ్రాంలో ఆదేశాలు అందినట్లు ఏటీఎస్ వారు కనుగొన్నట్లుగా తెలుస్తుంది. మొహియుద్దీన్ ఫోన్లో లొకేషన్ ఆఫ్ చేసి, చాటింగ్ టెలిగ్రామ్ ద్వారా మాత్రమే ఇదంతా చేశాడా అన్నది మాకు తెలియదు. ఇంట్లోనే రెసిన్ తయారీ ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు ఏటీఎస్ పోలీస్ తెలిపారు. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా మొయినుద్దీన్ తిరిగిన మార్గాలపై పోలీస్ ఫోకస్ పెట్టారేమో. కేంద్ర ప్రభుత్వం పూర్తి విచారణ జరపాలన్నాడు. మొహియుద్దీన్ 2007–2013 మధ్య చైనాలో మెడిసిన్ చదివాడు. 2021లో వివాహం అయింది. కొంతకాలం అమెరికాలో ఉద్యోగం చేశాడు. రాజేంద్రనగర్ అసద్ మంజిల్, పోర్ట్‌వ్యూ కాలనీలో నివాసం ఉంటున్నాం. వీరి స్వస్థలం ఖమ్మం. 20 ఏళ్లుగా కుటుంబం హైదరాబాద్‌లో నివాసం ఉంటోంది.

## వేములవాడలో దర్శనాలు నిలిపివేత

### ఆగ్రహం వ్యక్తం చేసిన భక్తులు

**వేములవాడ,**

ఆలయ విస్తరణ పనులు కొనసాగుతుండడంతో వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయం లో భక్తుల దర్శనాలను నిలిపివేశారు. ఆలయ అధికారులు ముందస్తు ప్రకటన లేకుండా దర్శనాలు నిలిపివేయడంతో భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయం ఎదుట స్వామివారి దర్శనం కోసం బుధవారం తెల్లవారుజామున భక్తులు నిరీక్షించారు. ఆలయ ప్రధాన గేటుకు కూడా అధికారులు తాళం వేయడంతో భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన గేటు నుంచి ఆలయం లోపలికి వెళ్లకుండా అడ్డంగా రేకులు ఏర్పాటు చేశారు అధికారులు. ఈ నేపథ్యంలో భక్తులు ఆలయం ఎదుట ఆందోళనకు దిగారు. అయితే, రాజన్న ఆలయం ఎదుట ప్రచార రథంపై స్వామివారి దర్శనం కల్పించారు. ఎల్ఈడీ తెరపై స్వామివారి దర్శనం భక్తులకు కల్పించేలా ఏర్పాట్లు చేశారు. ఆలయ విస్తరణలో భాగంగా ఇప్పటికే భీమేశ్వరాలయంలో భక్తులకు దర్శనాలు కల్పిస్తున్నారు రాజరాజేశ్వరస్వామి స్వామి ఆలయ అధికారులు. ఎంతో దూరం నుంచి వచ్చి స్వామివారికి మొక్కు చెల్లిందమని వస్తే ఆలయ అధికారులు ఇలా చేయడం భావ్యం కాదని భక్తులు మండిపడుతున్నారు. ఇంత చలిలోనూ స్వామివారి దర్శనం కోసం వేచి చూస్తున్నామని.. అయినా అధికారులు కనికరించడం లేదని భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దొంగతనం చేస్తూ పట్టుబడ్డ బిటెక్ విద్యార్థి

### జల్సాలకు అలవాటు పడి దొంగగా అవతారం

**సూర్యాపేట**

ఏపీకి చెందిన ఓ యువకుడు ఈజీ మనీ కోసం తెలంగాణలో చోరీలు చేస్తూ పట్టుబడ్డాడు. అయితే నిందితుడు పోటీ పరీక్షలు రాసినా.. ఉద్యోగం రాకపోవడంతో.. జల్సాలకు అలవాటు పడి చోరీలు చేస్తున్నాడు. సూర్యాపేట జిల్లాలోని వేపల సింగారంలో చోరీ చేసి పారిపోతుండగా.. పోలీసులు పట్టుకున్నారు. ప్రస్తుతం నిందితుడిని పీఎస్ కు తరలించారు. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం భీమవరం గ్రామానికి చెందిన పెనుగొండ మల్లికార్జున్ రెడ్డి బీటెక్ పూర్తి చేశాడు. కాంపీటేటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపేర్ అయినప్పటికి ఉద్యోగం రాలేదు. దీంతో జల్సాలు, ఈజీ మనీ కోసం చోరీలు చేస్తున్నాడు. అయితే దొంగతనం చేసిన సొమ్ముతో బెట్టింగ్ ఆడి.. డబ్బులు పోగొట్టుకునే వాడు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం వేపలసింగారంలో దొంగతనానికి పాల్పడ్డాడు. గ్రామంలోని ముడెం గోపిరెడ్డి ఇంటికి తాళం వేసి వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన మల్లికార్జున్ రెడ్డి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు, రూ.90 వేల నగదు దొంగిలించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న హుజూర్‌నగర్ పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. చోరీ చేసిన సొమ్మును అమ్మేందుకు వెళుతుండగా.. అక్కడే వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసులకు అనుమానాస్పదంగా కనిపించాడు. దీంతో మల్లికార్జున్ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించారు. గతంలో ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని ప్రొద్దుటూరు, సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం అమీనాబాద్‌లో తాళాలు వేసిన ఇళ్లను టా÷–గ్గ÷ట్ చేసి నగదు, బంగారాన్ని దొంగిలించినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం నిందితుడి నుంచి 51.78 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.2,85,000 నగదు, బైక్, ఫోన్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

## యువత భవిష్యత్ కోసమే కూటమి కృషి

### సంస్థల ఏర్పాటుతో యువతకు ఉద్యోగావకాశాలు

### గూగుల్ రాకతో మారనున్న ఎపి ముఖచిత్రం: కేశవ్

**అనంతపురం,**

యువత భవిత కోసమే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సెరికల్చర్ కార్యాలయ ప్రాంగణంలో ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌కు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం పయ్యావుల మాట్లాడుతూ.. ఈనెల 13, 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే వ్యాపార భాగస్వామ్య సదస్సుకు 51 దేశాల నుంచి వస్తున్నారని.. ఒప్పందాలు జరుగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన దుర్మార్గాలను అధిగమించి చంద్రబాబు నాయుడు బ్రాండ్ చూసి లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. గూగుల్ సంస్థ అమెరికా తర్వాత ఏపీలో అతిపెద్ద పెట్టుబడి పెట్టిందని చెప్పుకొచ్చారు. కేవలం చంద్రబాబు బ్రాండ్‌తోనే ఇక్కడికి వచ్చినట్లు మంత్రి తెలిపారు. గతంలో మైక్రోసాఫ్ట్ తెస్తే యువతకు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగాలు వచ్చాయని గుర్తుచేశారు. తాజాగా ఏఐ వచ్చాక గూగుల్ డేటా సెంటర్ వస్తోందన్నారు. గూగుల్‌తో పాటు ఏఐని వాడుకునే ఇతర పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నాయని అన్నారు. ఇది మూడుతరాల వారిని అదుకుంటుందని తెలిపారు. జగన్ చెప్పినట్లు నాలుగు రేకులు వేసే షెడ్ కాదని వ్యాఖ్యలు చేశారు. విశాఖ ప్రపంచంలోనే పెద్ద డేటా సెంటర్ కాబోతోందన్నారు. భవిష్యత్‌తరాలు ఎలా బాగుపడతాయని జగన్ ఆలోచిస్తే బాగుంటుందని హితవు పలికారు. హంద్రీనీవాలో అన్ని పంపులు పని చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. వీలైనన్ని ఎక్కువ నీరు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. రైతులు బాగుంటే.. పరిశ్రమలు వస్తే... రాష్ట్ర ఎకానమీ బాగుంటుందని అభిప్రాయపడ్డారు. అప్పుల్లో ఉన్న రాష్టాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నామన్నారు. రేపు విశాఖలో అద్భుతాలు జరగబోతున్నాయన్నారు. గతంలో కార్పోరేట్ సంస్థలు ఇక్కడికి వచ్చేందుకు భయపడ్డాయన్నారు. కానీ నేడు పెట్టుబడులు పెట్టండి... ఉద్యోగాలు ఇవ్వండని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అడుగుతున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

## సెంటు స్థలం పేరుతో దోపిడీ

### పేదల పేరుతో జగన్ రాజభోగం

### పేదవాడి సొంతింటి కల సాకారాం చేస్తున్న బాబు

### మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి,**

మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలోని గత ఐదేళ్లలో భారీ దోపిడీకి పాల్పడ్డారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పేదలందరికీ ఇళ్లు ఇస్తానని చెప్పి సెంటు పట్టా పేరుతో జగన్, ఆయన అనుచరులు భారీ దోపిడికి తెర లేపారని ఆరోపించారు. పేదవాడి ఇంటికి సెంటు స్థలం ఇచ్చి తాను మాత్రం విలాసవంతమైన ప్యాలెస్‌లో జగన్ సేదతీరేవారని ఎద్దేవా చేశారు. సెంటు పట్టా



పేరుతో జగన్ అండ్ కో రూ.7,500 కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. గత టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసిన టిడ్కో ఇళ్లను కూడా పంచకుండా వాటిని తాకట్టు పెట్టి పేదలను అప్పుల ఊబిలోకి జగన్ అండ్ కో నెట్టారని మండిపడ్డారు. బుధవారం సచివాలయంలో అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడారు. ఈరోజు పేదల సొంతింటి కల సాకారమవుతున్న చారిత్రాత్మక రోజు అని ఉద్ఘాటించారు. ప్రతి ఒక్కరికీ సొంతిళ్లు ఉండాలనేది దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయమని.. దీనిని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని నొక్కిచెప్పారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో 16 నెలల్లోనే మూడు లక్షల ఇళ్లు పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని వ్యాఖ్యానించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇళ్ల నిర్మాణంలో జాప్యం లేకుండా మూడు లక్షల ఇళ్లను పూర్తి చేశామని స్పష్టం చేశారు. 2014 నుంచి 2019లోపు పట్టణాల్లో సెంటున్నర, గ్రామాల్లో 2 సెంట్లు ఇచ్చి పేదల పెన్నిదిగా చంద్రబాబు నిలిచారని పేర్కొన్నారు. కానీ జగన్ మాత్రం దాన్ని సెంటుకు కుదించి పేదల ద్రోహిగా మారారని విమర్శించారు. 2014 నుంచి 2019లో టిడ్కోతో కలిపి 12 లక్షల గృహాలను గత టీడీపీ ప్రభుత్వం పూర్తి చేసి పేదలకు అందించిందని స్పష్టం చేశారు. ఇళ్లు కాదు, ఊళ్లే నిర్మిస్తామని జగన్ చెప్పారని.. కానీ ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు మంత్రి అనగాని సత్యప్రసాద్. పేదలకు ఇళ్లు ఇవ్వకుండా జగన్ హయాంలో రోడ్లు, డ్రైనేజీ, నీరు, విద్యుత్ ఇళ్లకు గృహ ప్రవేశాలు చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని పేదలకి కూడా తమ ప్రభుత్వం సాయం చేస్తోందని భరోసా కల్పించారు. పేద, మధ్య తరగతి వారి కోసం రూ.4 లక్షలు ఇంటి నిర్మాణానికి అందజేస్తామని ప్రకటించారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడమే తమ ప్రభుత్వం లక్ష్యమని అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సొంతిల్లు ఉండాలన్న ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు దూరదృష్టి వల్ల 16 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు పూర్తి చేసి అందిస్తున్నట్లు వివరించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా నిర్మాణంలో జాప్యం లేకుండా పూర్తి చేసినట్లు చెప్పారు. సొంత స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకోలేని వారికి కూడా ఏపీ ప్రభుత్వం సాయం అందజేస్తుందని పేర్కొన్నారు. 2029 నాటికి ప్రతి అర్హుడికి పక్కా ఇల్లు ఇవ్వడం తమ లక్ష్యమని చెప్పారు. పేదలందరికీ ఇళ్లని చెప్పి సెంటు పట్టా పేరుతో జగన్ భారీ దోపిడీకి తెరలేపారని విమర్శించారు. పేదవాడి ఇంటికి సెంటు స్థలమే ఇచ్చి ఆయన మాత్రం విలాసవంతమైన ప్యాలెస్‌లో సేదతీరారని దుయ్యబట్టారు

## ఆజాద్‌కు నివాళి అర్పించిన చంద్రబాబు

అమరావతి

స్వాతంత్య్ర సమరయోధులు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ క్రమంలోనే మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కి నివాళి అర్పించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ట్వీట్ పెట్టారు. సంస్కరణలతో దేశ విద్యా వ్యవస్థకు పునాది వేసిన స్వాతంత్య్ర సమరయోధుడు, భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి అర్పిస్తున్నానని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ జాతీయ విద్యా దినోత్సవ, మైనార్టీ సంక్షేమ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు సీఎం చంద్రబాబు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# దేశ ప్రజలారా పారాహుషార్ !

ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటన ద్వారా ఇస్లామిక్ టెర్రరిస్ట్ ముష్కరులు మరోమారు భారత్‌కు సవాల్ విసిరారు. మన పక్కనే ఉంటూ, మనతోనే తిరుగుతున్న ముష్కరులు మనలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దేశ ప్రజలు గుర్తించాలి. ఇది ఏ ఢిల్లీలోనో లేదా గతంలో ముంబైలోనే జరిగిందని, మనకు సంబంధం లేదని మిన్నకుంటే పొరపాటు. ఉగ్రవాదులను గుర్తించి, వారి నుంచి భారీగా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్న గంటల్లోనే ఎర్రకోట వద్ద మారణహోమం సృష్టించారు. ఈ ఘటన జాతి యావత్తునూ ఉలిక్కిపడేలా చేసింది. పుల్వామా దాడి తరవాత పాక్‌పై ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఇలాంటిది ఏదో ఉగ్రదాడి తప్పదన్న సంకేతాలు వస్తూనే ఉన్నాయి. ఈ దేశంలో కొందరు ఉగ్రవాదులకు ఆశ్రయమివ్వడం, కొందరు ఉగ్రవాదుల తో లింకు పెట్టుకుని ఉగ్రదాడులకు పాల్పడు తున్నారు.

ఉగ్రవాదుల నుంచి రాబట్టిన సమాచారం మేరకు హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన ఓ ముష్కరుడి గురించి ప్రజలు తెలుసుకోవాలి. సామూహికంగా ప్రజలను అంతం చేసే ప్రణాళిక ఉన్నట్లు వెల్లడించారు. అందులో మంచినీళ్లలో లేదా ప్రసాదాల్లో విషం కలిపి చంపే అతిపెద్ద కుట్ర దాగివుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ పక్కవాడిని గమనిస్తూ ఉండండింది. ముఖ్యంగా ఎక్కడ ఇస్లామిక్ తీవ్రవాదులు ఉన్నారో అన్న విషయంలో ఏమరుపాటుతో ఉండాలి. గ్రామస్థాయి నుంచే ప్రజలు అప్రమత్తం కావాలి. ఎవరు ఎక్కడికి వెళుతున్నారు..ఏం చేస్తున్నారో కన్నేయాలి. ప్రజలే నిఘా పెట్టాలి. ఇది కేవలం పోలీసుల పని అని సరిపెట్టుకుండా మనమంతా నిత్యజాగరూకతతో ఉండాలి. ఈ క్రమంలో ప్రజలు ఇకనుంచి నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ టెర్రరిస్టులు ఎప్పుడు ఎలా ఉంటారో..ఎక్కడి నుంచి వస్తారో తెలియదు. ఎందుకంటే డాక్టర్లంటే ప్రాణాలు కాపాడాల్సిన వృత్తిలో ఉన్నవారు. వారే మతం ముసుగులో మారణకాండకు పాల్పడ్డారు. వైద్యవృత్తి స్వీకరించి ప్రాణాలు కాపాడుతామని ప్రమాణం చేసిన వారు మతం ముందు ఇదంతా ఒట్టిదే అని రుజువు చేశారు. తమకు ప్రాణ్యాలు తీయడం ఓ లెక్క కాదని రుజువు చేశారు. ఇలా ఇప్పుడు ఎక్కడెక్కడ ఎవరెవరు ఉన్నారన్నది నిఘా సంస్థల వేటలో తెలియనుంది. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. ఇది పాక్ ప్రేరేపిత, ఇస్లామిక్ టెర్రరిజం అని గుర్తించాలి. ఈ దేశం గడ్డపై మారణహోమం సృష్టిస్తున్న కొందరు దేశం ఏమయిన ఆఫర్వాలేదు..తన పక్కవాడు చనిపోయినా ఫర్వాలేదన్న మతం ముసుగులో పని చేస్తున్నాడు. ఢిల్లీ ఎర్రకోట ఘటన సాయంత్రం దాదాపు 7 గంటల ప్రాంతంలో సుభాష్ మార్గ్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 12 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా గాయపడ్డారు. పలు వాహనాలు దెబ్బతిన్నాయి. సమాచారం అందిన 10



నిమిషాల్లోనే దిల్లీ క్రైమ్ బ్రాంచ్, స్పెషల్ బ్రాంచ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఎన్ఎస్‌జీ, ఎన్ఐఏ, ఫోరెన్సిక్ బృందాలు సమగ్ర దర్యాప్తు ప్రారంభించాయి. సమీపంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను పరిశీలించారు. అన్ని ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు నిర్వహిస్తున్నారు. వాస్తవాల ను ప్రజల ముందు ఉంచుతాం అని కేంద్రహోంమంత్రి అమిత్ షా తెలిపారు. చంపేవారికి మతం తప్ప మరోటి లేదు. వారు మతం పేరుతో భారతదేశాన్ని భస్మీపటలం చేయడం లేదా...ఇక్కడున్న వారిని అంతం చేయడానికి వెనకాడరని ఇప్పటి వరకు జరిగిన వందల పేలుళ్లు రుజువు చేశాయి. మొన్నటిమొన్న పహల్గామ్‌లో మతం పేరుతో హత్యాకాండకు తెగించారు. ఇప్పుడు ఢిల్లీలో బాంబ్ పేల్చారు. సామూహిక మారణ కాండకు తెగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలు ఆహారం కొనడం మొదలు, మంచినీళ్లు తెచ్చుకుని తాగే వరకు అంతటా అనుమానంగానే చూడాలి. అనుమానంతోనే అడుగు బయటకు పెట్టాలి. ఏమూలన ఉగ్రమూకలు ఎలాంటి దురాగతాలకు పాల్పడుతారో కన్నేసి ఉంచాలి. ఇకపోతే దిల్లీలోని ఎర్రకోట సమీపంలో కారు పేలుడుతో ఘటనాస్థలంలో భీతావహ పరిస్థితులు నెలకొన్నాయి. పేలుడు ధాటికి పలువురి శరీర భాగాలు ఛిద్రమై..రోడ్డు, వాహనాలపై చెల్లాచెదురుగా పడినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడిం చారు. పెద్దఎత్తున మంటలు చెలరేగినట్లు చెప్పారు. అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి. సమీపంలో ఉన్న మెట్రో స్టేషన్‌లోని దుకాణాల అద్దాలూ కూడా పగిలిపోయాయంటే ఎంతటి పేలుడు పదార్థాలు వాడోరో అర్థం చేసుకోవాలి. ఆ సమయంలో అందరూ ప్రాణభయంతో హాహాకారాలు చేస్తూ పరుగులు పెట్టారు. భవనాలు కంపించేంత స్థాయిలో పేలుడు తీవ్రత ఉందని ఓ దుకాణదారు తెలిపాడు. తాను నిలబడిన దుకాణం వణికిపోయింది. కిలోమీటరు దూరం నుంచే పేలుడు తీవ్రత గుర్తించారు. ఈ క్రమంలో పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, ప్రార్థనా మందిరాలు ఇలా...ప్రతీచోటా అనుమానంగా ఉండాల్సిందే. అప్రమత్తంగా ఉండాల్సిందే. రైల్వే స్టేషన్లు, బస్ టెర్మినల్స్‌తో పాటు, ఢిల్లీ మెట్రో స్టేషన్లలో భద్రతా సంస్థలు నిఘా వేశాయి. పుకార్లను నమ్మకూడదని.. ఏదైనా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు కనిపించినా వెంటనే సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. పోలీసులకు అనుమానలపై సమాచారం చేరవేస్తూనే ఉండాలి. ప్రజలే విజిలెన్స్ పాత్రను పోషించాలి. అప్పుడే మనచుట్టూ ఉన్న ముష్కరులు ఎవరో గుర్తు పట్టగలం. వారి నుంచి మనలను మనం, చివరకు దేశాన్ని రక్షించుకోలగం. భారతీయులంతా అప్రమత్తంగా లేకుంటే భారీ ప్రాణ నష్టాలను చవిచూస్తామని గుర్తించి ముందుకు సాగాలి.

# మిల్లర్లు ధాన్యం కొనుగోలును సవ్యంగా పూర్తిచేయాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### సీసీఐ నిబంధనల సడలింపు కు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి నివేదన

### నైట్ షిఫ్ట్ లు ఏర్పాటు చేసి హమాలీలు పనిచేసే విధంగా చూడాలని ఆదేశం

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

అధికారులు, రైస్ మిల్లర్లు రాత్రి, పగలు పనిచేసి ధాన్యం కొనుగోలును సవ్యంగా పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. బుధవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ధాన్యం, పత్తి సేకరణ, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. అకాల వర్షాలు, తుఫాన్ వల్ల ధాన్యం సేకరణలో ఇబ్బందులు ఏర్పడ్డాయని, రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున, అవసరమైతే లైట్లు ఏర్పాటు చేసి రాత్రి, పగలు ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. వచ్చే నెల రోజులపాటు కొనుగోలు కేంద్రాలకు దాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ధాన్యం సేకరణను పూర్తిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, మిల్లర్లు రైతులను ఏలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని, ఈ విషయంలో రైతులకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తేమ, తరుగు, తాలు వంటి విషయాలతో రైతులను సతాయించవద్దని ఆయన కోరారు. ఎండలు బాగా వస్తున్నందున రైతులు పగటిపూట ధాన్యాన్ని అరబెట్టుకోవాలని, సరైన తేమ వచ్చిన వెంటనే అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లను, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలను ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు టార్పలిన్లను తెప్పించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లులలో నైట్ షిఫ్ట్ లు ఏర్పాటు చేసి హమాలీలు పనిచేసే విధంగా చూడాలని, రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా ధాన్యం సేకరణలో రెండవ స్థానం పొందినని, దీన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోలును సవ్యంగా చేయాల్సిందిగా కోరారు. పత్తి కొనుగోలపై మంత్రి సమీక్షిస్తూ సీసీఐ నిబంధనల సడలింపు కు సంబంధించి ఇదివరకే కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయం తీసుకోవాల్సిన అంశాలు ఉన్నామని, పత్తి కొనుగోలు విషయంలో ఇదివరకే మిల్లర్లతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఈ వానాకాలం లో జిల్లాలో 6,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం రానున్నదని, నల్గొండ నియోజకవర్గంలో ఎక్కువగా దొడ్డు ధాన్యం వస్తున్నదని, ఇప్పటివరకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, నాగార్జునసాగర్ కమాండ్ ఏరియాలో ఇప్పుడిప్పుడే ధాన్యం కొనుగోలు ప్రారంభమవుతున్నాయని, తుఫాను వల్ల ధాన్యం సేకరణకు ఇబ్బంది కలిగిందని, అయినప్పటికీ 40 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి చేయడం జరిగిందని, ఈ సీజన్లో ఒక్కరోజు 36 కోట్లు చెల్లించిన దాఖలాలు ఉన్నాయని తెలిపారు.






జిల్లాలో తుఫాను వల్ల తడిసిన 4600 మె. టన్నుల ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయడం జరిగిందని, జిల్లాలో గోదాం సమస్యను దృష్టిలో ఉంచుకొని పెద్ద వేర్ హౌస్ గోదాం నిర్మాణం అవసరమని, సైలోసిస్టంలో గోదాము ఏర్పాటు చేయాల్సి ఉందని మంత్రికి విజ్ఞప్తి చేశారు. రైస్ మిల్లర్లు నారాయణ, భద్రం, ఇంద్రసేనారెడ్డిలు మాట్లాడుతూ బాయిల్డ్ రైస్ కోట జిల్లాకు ఎక్కువగా ఇప్పించాలని, బకాయి ఉన్న మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ బకాయిలను వెంటనే ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ జిల్లాకు బాయిల్డ్ రైస్ కోటా ఎక్కువగా ఇచ్చే విషయం రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడుతామని, అదేవిధంగా పత్తి కొనుగోలు విషయమై ఢిల్లీలోని అధికారులతో ఇదివరకే మాట్లాడడం జరిగిందని, బకాయిల విషయంలో ఎఫ్సీఐ అధికారులతో మాట్లాడి ఇప్పించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేష్, జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిసీఓ పత్యా నాయక్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# వింటేజ్ ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

నల్లగొండ జిల్లా కేంద్రంలోని చర్లపల్లి బైపాస్ వద్ద హోటల్ వింటేజ్ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆహ్లాదకరమైన ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాతావరణంలో మంచి సదుపాయాలతో హైదరాబాద్ పెద్ద పెద్ద జిల్లాల స్థాయిలో ఉండే మెరుగైన సదుపాయాలతో హోటల్ వింటే ప్రారంభించడం సంతోషకరం అన్నారు. హోటల్ నిర్వాహకులు ఫాజిల్, ఆదిల్ బృందం అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. హోటల్ ఏర్పాటు చేయడమే కాదు ప్రజల ఆరోగ్య దృష్టిలో ఉంచుకొని మంచి శుభ్రత, నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని సూచించారు. హోటల్ ప్రాంగణం ముందుగాల చార్మినార్ నమూనా ఎంతగానో ఆకట్టుకుంటుందని అదేవిధంగా ఈ హోటల్లో ఫ్యామిలీకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి మంచి రూములు పార్టీ చేసుకోవడం కోసం ఏర్పాటు చేయడం మంచి అభిప్రాయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఇబ్రహీం, సమద్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఆర్థిక స్థితి బలోపేతం ద్వారా గ్రామీణ అభివృద్ధి

### రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 12:

స్థానిక సంస్థల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ అభివృద్ధి సాధ్యపడుతుందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య తెలిపారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రమేష్, కార్యదర్శి కాత్యాయిని దేవి, మంచిర్యాల, ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల కలెక్టర్లు కుమార్ దీపక్, రాజర్షి షా, వెంకటేష్ ధోత్రే, అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) సోమ రాజేశ్వర్, ఫైజాన్ అహ్మద్, దీపక్ తివారి, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, ప్రతి రూపాయి ప్రజల ప్రయోజనానికి వినియోగించాలని, స్థానిక సంస్థల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ స్థాయి నుండి అభివృద్ధి సాధ్యపడుతుందని తెలిపారు. నిధుల వినియోగం పారదర్శకంగా, సమర్థవంతంగా ఉండాలని, పంచాయతీలు, మున్సిపాలిటీలు ప్రజల ప్రాథమిక అవసరాలపై దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.




కేంద్ర, రాష్ట్ర నిధుల ద్వారా అభివృద్ధి పనులను చేపట్టి గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలని తెలిపారు. సంక్షేమ ఫలాలు అర్హులైన సామాన్య ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయం, పశుసంవర్ధక, మత్స్య పరిశ్రమ, అటవీ, చిన్నతరహా పరిశ్రమలు, విద్య, ఆరోగ్యం, మహిళా, శిశు సంక్షేమం వంటి రంగాలు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి పునాది లాంటివని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో, సమగ్ర ప్రణాళికతో పని చేస్తే స్థిరమైన గ్రామీణాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులను బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం ఉమ్మడి జిల్లా పరిధిలోని పంచాయతీల ఆదాయ వ్యయాలు, పన్నుల వసూళ్లు, నిధుల వినియోగం, పేదరిక నిర్మూలన, గ్రామీణ గృహనిర్మాణం, విద్యుత్, త్రాగునీటి సరఫరా, రహదారులు, పారిశుధ్యం వంటి అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్ర వివరాలు అందజేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా పంచాయతీ రాజ్, ఇతర శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నస్పూర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన రామగుండం సిపి

### రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 12:



జిల్లాలోని నస్పూర్ పోలీస్ స్టేషన్ ను బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఆయనను పోలీస్ అధికారులు పూల మొక్కలు అందజేసి, ఘన స్వాగతం పలికారు. అనంతరం కమీషనర్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు పనితీరు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనితీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని అడిగి తెలుసుకుని, అదేవిధంగా శాఖాపరమైన సమస్యలను సైతం ఆరా తీశారు. తనిఖీలో భాగంగా రికార్డులు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, పలు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో జరిగే నేరాల గురించి, సమస్యల గురించి, ప్రజల జీవన విధానం గురించి, పరిస్థితుల గురించి, ముఖ్యమైన ప్రాజెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసి లు, మిస్సింగ్, ప్రాపర్టీ నేరాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్, పాట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. గ్రామాలను, కాలనీలను సందర్శించి, ప్రజలతో మమేకమై, ప్రజలలో నమ్మకాన్ని కలిగించడంతోపాటు పోలీసు వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలన్నారు. ప్రజల సమస్యలపై తక్షణ స్పందనతో పాటు మర్యాదపూర్వకంగా వారి సమస్యలను వినాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో బ్లాక్ స్పాట్లను గుర్తించి, ఆ ప్రాంతాల్లో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలన్నారు. నవంబర్ 15న జరిగే ప్రత్యేక లోక్ అదాలత్ లో రాజీ పడదగిన కేసులు రాజీ పడే విధంగా ఇరు వర్గాల వారితో మాట్లాడి, రాజీమార్గం రాజమార్గం అని సూచించాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, ఏసీపీ ఆర్ ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ అశోక్ కుమార్, ఎస్ఐ ఉపేందర్ లు పాల్గొన్నారు.

# దానవాయి గూడెం గురుకులాన్ని ఆదర్శ వంతంగా తయారు చేస్తాం.. రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

దానవాయి గూడెం గురుకులాన్ని ఆదర్శ వంతంగా తయారు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి దానవాయిగూడెంలో టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్. పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు) భవన మరమ్మతు పనులకు బుధవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం మున్నేరు నదికి వచ్చిన భారీ వరదల కారణంగా ఈ పాఠశాలలోని విద్యార్థులు బిక్కు బిక్కు మంటూ గడిపారని, అప్పుడు పిల్లలకు ఇచ్చిన మాట మేరకు 3 కోట్ల 80 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. లో లెవల్ పాఠశాలకు ఎర్త్ ఫిల్లింగ్ చేయడం, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం, కాంపౌండ్ వాల్ పూర్తి చేయడం, వెయిటింగ్ హాల్, జనరేటర్ ఏర్పాటుకు 3 కోట్ల 80 లక్షల రూపాయలు వినియోగించుకోవాలని, యుద్ధ ప్రాతిపదికన కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అన్నారు. కాంపౌండ్ లోపల లో లెవెల్ ఉన్న భూమి అయితే ఫిల్లింగ్ పనులు సమాంతరంగా చేపట్టాలని మంత్రి తెలిపారు. క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ఇటీవలే మహిళా క్రికెట్ టీమ్ ప్రపంచ చాంపియన్ గా నిలిచిందని, బాలికలు క్రీడలలో రాణించాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, దానికి అనుగుణంగా ఇక్కడ అవసరమైన క్రీడా ఇన్ ఫ్రా ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు అందించాలని మంత్రి అన్నారు. బాలికలు కోరితే ఇక్కడ స్థానికంగా క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటుకు అవకాశాలు పరిశీలించాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు. ప్రతి ఒక్క రూపాయి బాలికలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు డిజైన్ చేసుకోవాలని అన్నారు. పిఎస్ఆర్ ట్రస్ట్ నుంచి పాఠశాలకు గతంలో అవసరమైన ఫర్నిచర్ పంపిణీ చేశామని అన్నారు. దానవాయి గూడెం గురుకుల పాఠశాలను ఆదర్శవంతంగా తయారు చేసే బాధ్యత తీసుకుంటామని అన్నారు. పిల్లలు, తల్లిదండ్రుల కష్టాన్ని గమనించి జీవితంలో ఎదగాలని అమ్మ, నాన్న లను బాగా చూసుకోవాలని అన్నారు. ప్రతి బాలిక జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాని సాధన దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మంత్రి చొరవతో బాలికల గురుకుల పాఠశాలకు నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వినియోగించుకుంటూ ఆదర్శంగా గురుకులం తీర్చిదిద్దాలని అన్నారు. గురుకులంలో చేపట్టే పనులు పూర్తి స్థాయి నాణ్యతతో ఉండాలని, ప్రిన్సిపల్ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. బాలికల క్రీడలను ప్రోత్సహిస్తూ అవసరమైన వాలీ బాల్ కోర్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు సైతం సిద్ధం చేయాలని అన్నారు. ల్యాబ్ పరికరాలు అవసరమైనవి చేపట్టాలని అన్నారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలను ఉన్నతాధికారులు రెగ్యులర్ గా తనిఖీ చేస్తూ పిల్లలకు అందించే ఆహారం నాణ్యతను పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా ఉద్యానవన దుర్గ, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆ ప్రాంత నాయకులు చల్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# 14 నుండి టెస్ట్ సిరీస్ ప్రారంభం

**భారత్– దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్టులు**

**తిరిగి జట్టులోకి రానున్న రిషబ్ పంత్**

దక్షిణాఫ్రికా జట్టు భారతదేశ పర్యటనకు వస్తోంది. ఈ టూర్‌లో భారత్, దక్షిణాఫ్రికా మధ్య 2 టెస్టులు, 3 వన్డేలు, 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడనున్నారు. దక్షిణాఫ్రికా, భారత్ సిరీస్ శుక్రవారం, నవంబర్ 14 నుంచి ప్రారంభం కానుంది. ఇరు జట్ల మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ ఈ 14న ప్రారంభం కానుంది. భారత టెస్ట్ జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో గాయం నుంచి కోలుకున్న వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ తిరిగి జట్టులోకి రానున్నాడు. అంతకుముందు పంత్‌ను దక్షిణాఫ్రికా ఏతో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఏ జట్టుకు



కెప్టెన్‌గా నియమించారు. పంత్ చేరికతో బ్యాటింగ్ మరింత పటిష్ఠం కానుంది. భారత్, దక్షిణాఫ్రికా మధ్య టెస్ట్ సిరీస్ నవంబర్ 14న ప్రారంభమై నవంబర్ 26 వరకు జరుగుతుంది. మొదటి టెస్ట్ మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్, రెండో మ్యాచ్ గౌహతిలో జరగనుంది. భారత్– దక్షిణాఫ్రికా జట్ల మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ నవంబర్ 14 నుంచి నవంబర్ 18 వరకు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నారు. భారత కాలమానం ప్రకారం ఈ టెస్ట్ మ్యాచ్ ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ టెస్ట్ సిరీస్‌లో రెండో మ్యాచ్ నవంబర్ 22 నుంచి నవంబర్ 26 వరకు గౌహతిలోని బర్సపరా స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు మొదలవుతుంది. భారత జట్టు ఓపెనింగ్ బాధ్యతలు మరోసారి యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ భుజాలపై పడనున్నాయి. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్స్ ఇటీవల అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. స్వదేశీ పరిస్థితులలో పరుగులు చేసిన అనుభవాన్ని కలిగి ఉన్నారు. ప్రారంభ ఇన్నింగ్స్ తర్వాత, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, వైస్–కెప్టెన్ రిషబ్ పంత్ మిడిల్ ఆర్డర్‌కు స్థిరత్వంతోపాటు, దృఢత్వాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. కోల్‌కతా స్పిన్–ఫ్రెండ్లీ పిచ్‌లను పరిగణనలోకి తీసుకుంటే, ఈ బ్యాటింగ్ లైనప్ బాగా సమతుల్యంగా పరిగణిస్తున్నారు. వీరు ప్రత్యర్థి బౌలర్లకు సవాలుగా మారవచ్చు.

# రోహిత్, కోహ్లీ స్థానాలను భర్తీ చేయవచ్చు

**ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ వా**

విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల వన్డే భవిష్యత్తుపై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ వా తీవ్రంగా స్పందించాడు. ప్రస్తుత క్రికెట్‌లో ఎవరి స్థానాన్ని అయినా భర్తీ చేయగల ఆటగాళ్లు ఉన్నారని అభిప్రాయపడ్డాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ 2027 వన్డే ప్రపంచ కప్ ఆడతారా లేదా అనేది అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీకి కూడా పెద్ద సవాలుగా మారింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు బాగా బ్యాటింగ్ చేసి, కుర్రాళ్లకు తాము గట్టిపోటీ ఇస్తామని.. వారితో పోటీపడి పరుగులు సాధించగలమని నిరూపించుకున్నారు. ముఖ్యంగా రోహిత్ శర్మ మంచి టచ్‌లో కనిపించాడు. కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌లలో డకౌటైనా.. మూడో వన్డేలో కీలక ఇన్నింగ్స్‌తో కమ్ బ్యాక్ చేశాడు. 2 సంవత్సరాల తర్వాత జరిగే ప్రపంచ కప్‌లో ఆడేందుకు వీరి స్థానంపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఒక భారత జర్నలిస్ట్‌తో ఆసీస్ మాజీ కెప్టెన్ స్టీవ్ వా మాట్లాడుతూ, “ఆటగాళ్ళు బాధ్యత తీసుకోవాలి. ఎందుకంటే ఎవరూ ఈ ఆట కంటే పెద్దవారు కాదని అర్థం చేసుకోవాలి. మీరు మిమ్మల్ని ఆట కంటే ఎక్కువ అని భావించకూడదు. ఎవరైనా రోహిత్, కోహ్లీ స్థానాన్ని భర్తీ చేయవచ్చు. ఏ ఆటగాడు కూడా ఆటను తన ఇష్టం వచ్చినట్లు ముందుకు తీసుకెళ్లలేరని నేను నమ్ముతున్నాను. చివరికి, సెలక్షన్ కమిటీ ఛైర్మన్ జట్టు ప్రయోజనాల కోసం నిర్ణయం తీసుకోవాలని” కీలక వ్యాఖ్యలు చేశాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజ ఆటగాళ్లను ట్రయల్స్‌లో ఉంచలేమని అజిత్ అగార్కర్ ఇప్పటికే స్పష్టం చేశారు. అయితే మీడియా నివేదికల ప్రకారం, 2027 ప్రపంచ కప్ కోసం జట్టును ఎంపిక చేయడం కేవలం ప్రదర్శన ఆధారంగానే ఉంటుందని %దీజజ×%



అధికారులు చెబుతున్నారు. రోహిత్ శర్మ ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో 202 పరుగులు చేసి రాణించాడు. తన బ్యాటింగ్ ప్రదర్శనకుగానూ రోహిత్ ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు కూడా అందుకున్నాడు. మరోవైపు, విరాట్ కోహ్లీ చివరి వన్డే మ్యాచ్‌లో 74 పరుగులు చేసి ఫామ్‌లోకి వచ్చినట్లు సంకేతాలు ఇచ్చాడు. ఈ ప్రదర్శన ఆధారంగా ప్రపంచ కప్‌లో ఆడేందుకు తాను కూడా రేసులో ఉన్నానని చూపించాడు. స్టీవ్ వా మాట్లాడుతూ.. “అజిత్ అగార్కర్‌తో ఆటగాళ్లకు గుడ్ రిలేషన్ ఉంటుందని నేను ఆశిస్తున్నాను. కానీ అదే సమయంలో ఆటగాళ్లతో తగినంత దూరం పాటించాలి. అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో సమన్వయం చేసుకోవడం ముఖ్యమే. కానీ విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ ఏమనుకుంటున్నారు?. దేని ఆధారంగా జట్టు ఎంపిక జరుగుతుందనే విషయంపై ముందే క్లారిటీ ఇవ్వడం మంచిది. అనుభవానికి ప్రాధాన్యత ఇస్తారో, లేక ఆ సమయంలో ఫామ్, పరుగులు చేసే తీరును పరిగణనలోకి తీసుకుంటుందో బీసీసీఐ సెలక్షన్ కమిటీ డిసైడ్ చేసుకోవాలి. ప్రతి ఒక్కరిని రీప్లేస్ చేసే సత్తా ఉన్న యువ ఆటగాళ్లు ఉన్నారని గుర్తుంచుకోవాలని” సూచించాడు.

# ప్రాజెక్టులపై “పట్టింపేది”.?

**పేక మేడల్లా కూలుతున్న**

**చూస్తూ ఉంటారా**

**ఆ కాంట్రాక్టర్ పై.. చర్యలేవి.?**

**రేవంత్ ని నిలదీసిన**

**ఎమ్మెల్సీ కవిత**

**జిల్లాలకు నష్టం జరుగుతున్నా కోమటి రెడ్డి, ఉత్తమ్ మౌనం**

**చారిత్రక సంపద పక్క రాష్ట్రానికి పోతున్నా పట్టించుకోరా.?**

**కృష్ణా నదిపై ప్రాజెక్ట్ త్వరలో పూర్తి చేయాలని డిమాండ్**

**నల్గొండలో జాగృతి జనం బాటలో ఎమ్మెల్సీ కవిత**

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

ప్రాజెక్టులు పేక మేడల్లా కూలిపోతున్న సంబంధిత కాంట్రాక్టర్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా ఉపేక్షిస్తోందని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే ఇప్పటివరకు సంబంధిత కాంట్రాక్టర్ పై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. మెగా కంపెనీతో సీఎం రేవంత్ రెడ్డికి ఫెవికాల్ బంధం ఉందన్నారు. జిల్లాలో ప్రాజెక్టుకు నష్టం జరిగితే జిల్లా మంత్రులైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కనీసం నోరు మెదపకపోవడం దారుణమన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. నాగార్జునసాగర్ లోని బౌద్ధ స్తూపం, నల్లగొండ పట్టణంలోని పచ్చల సోమేశ్వర ఆలయంలోని పలు చారిత్రక విగ్రహాలను గుంటూరుకు తరలించుకు పోయారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కూడా తరలిపోయిన సంపదను తిరిగి తెచ్చుకోలేకపోయా మని ఆవేదన వ్యక్తం చేశారు.

## పవర్ ప్లాంట్ బాధ్యత మీదే..

మిర్యాలగూడ వద్ద ఉన్న దామరచర్ల యాదాద్రి పవర్ ప్లాంట్ లో 5 యూనిట్లు నడపాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పవర్ ప్లాంట్ నిర్మాణంతో నిర్వాసితులైన వారికి ఇంటికో ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వం.. ఆ హామీని నిలబెట్టుకోలేకపోయిందని విమర్శించారు. మిర్యాలగూడను ఇండస్ట్రీ హబ్ చేయాలని అన్నారు. డిండి లిఫ్ట్ స్కీం, నక్కల గండి, ఎస్ఎల్ బీసీ సొరంగం పనులను వెంటనే పూర్తి చేసి కరువు పీడిత ప్రాంతాలకు సాగునీరు అందించాలని కోరారు. ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన నిర్వాసితులను అన్ని విధాల ఆదు కోవాలన్నారు. నల్లగొండ జిల్లాకు సాయుధ పోరాట చరిత్ర ఉందని... ఇక్కడ ప్రజలు ఎంతో చైతన్యవంతులని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన అయితే 65 నుండి 69 మంది ఆడబిడ్డలు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యే అవకాశం ఉందని చెప్పారు.

## రైతుల సమస్యలపై కేంద్రమంత్రికి లేఖ...

పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని 20శాతం తేమ ఉన్నా మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని, ఎకరానికి 7 క్వింటాళ్ల పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తామన్న నిబంధనలను ఎత్తివేయాలని కవిత డిమాండ్ చేశారు. ఇప్పటికే ఈ సమస్య పై జాగృతి ఆధ్వర్యంలో వ్యవసాయ మంత్రికి, కేంద్ర మంత్రి లేఖ రాశామని చెప్పారు. అంతకుముందు నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు.

## ఒక్కో బెడ్ మీద ఇద్దరు పేషెంట్లు..

హాస్పిటల్ ను సందర్శించిన సందర్భంలో మాట్లాడుతూ ఒక్కో బెడ్ మీద ఇద్దరు పేషెంట్లు. .పిల్లలను పడుకోబెట్టారు. డాక్టర్లు, నర్సుల ఓపికకు చేతులెత్తి నమస్కరిస్తున్నా. సౌకర్యాలు



లేకపోయినా వారు పనిచేస్తున్నారు. కానీ రాజకీయ నాయకులుగా మనం ఫెయిల్ అవుతున్నాం. హాస్పిటల్ డెవలప్ మెంట్ అథారిటీ అని ఒకటి ఉంటుంది. రోజు వారీ అవసరాలకు ఇక్కడి హాస్పిటల్ లక్షా 20 వేల ఖర్చు ఉంటుంది. హాస్పిటల్ డెవలప్ మెంట్ అథారిటీ వద్ద డబ్బులు లేవు. సూపరిండెంట్ వద్ద పెట్టి క్యాష్ లేదు. ప్రతిదానికి పైకి లేఖ రాస్తూ డబ్బులు రావాలంటే జరగాల్సి న డ్యామేజ్ అప్పటికే జరిగిపోతుంది. పిడియాట్రిక్ లో విభాగంలో ఓ బిడ్డ పరిస్థితి దయనీయంగా ఉంది. ఎంఆర్ఐ లేకపోవటంతో డాక్టర్లు కూడా ఆచేతన స్థితిలో ఉండిపోయారు. నీలోఫర్ హాస్పిటల్ కు వెళ్లాల్సిన పరిస్థితి. తల్లితండ్రుల వద్ద రూపాయి లేదని ఆవేదన చెందారు. సానిటేషన్, సెక్యూరిటీ గార్డ్ లు, దోబీలు ఇతర సిబ్బందితో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాలుగు నెలలుగా వేతనాలు రావట్లేదు అని సిబ్బంది చెప్పడంతో ఆమె తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.

## సీఎం మాటంటే లెక్కలేదా.. కలెక్టర్లను ప్రశ్నించిన ఎమ్మెల్సీ... నిన్న దేవరకొండలో

## వెల్ఫేర్ స్కూల్ కు వెళ్లాం.

బీఆర్ఎస్ హయాంలోనే ఆ స్కూల్ కు 5 ఎకరాలు కేటాయిస్తే రెండు ఎకరాలు కబ్జా అయ్యింది. పడుకునే చోటనే పిల్లలు చదువుకునే పరిస్థితి ఉంది. బీఆర్ఎస్ ను ఇవే అంశాలపై తిట్టి తిట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ స్కూల్స్, వెల్ఫేర్ హాస్టల్స్ ను పట్టించుకోవటం లేదు. కలెక్టర్లు వారానికి ఒకసారి సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో నిద్ర చేయాలని సీఎం చెప్పారు. ఎక్కడైనా కలెక్టర్లు ఆ మాటను పట్టించుకున్నారా? సీఎం మాట అంటే కలెక్టర్లకు లెక్క లేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం అనంతరం ధర్వేశిపురం లోని రేణుక ఎల్లమ్మను దర్శించుకున్నారు. అనంతరం నల్లగొండ పట్టణంలోని లతీఫ్ షా దర్గా ను సందర్శించారు. ఆ తర్వాత ప్రకాశం బజార్ లో చాయ్ పై కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నీతో పంచాయితీ ఏంది అన్న..?

పట్టణంలోని హోర్డింగులు తొలగించడంపై స్పందిస్తూ అన్న నీతో నాకు పంచాయతీ ఏందే అని ఆమె మంత్రి వెంకట్ రెడ్డిని ప్రశ్నించారు. తన అభిమానులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే వాటిని' తొలగించి జాగృతి కార్యకర్తలను అరెస్టు చేయించడం నీ స్థాయికి తగదని సున్నితంగా అన్నారు.





# చిన్న నీటి తరహా నీటి వనరుల గణన పై సమీక్షించిన కలెక్టర్





(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి)

నారాయణపేట: జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ 7 వ చిన్న తరహా నీటి వనరుల గణన (2023-24) మొదటి జలాశయముల గణనపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ సంఘం సమావేశం నిర్వహించారు. సమన్వయ సంఘం సమావేశం ఉద్దేశాన్ని సభ్యులందరికీ విశదీకరించ వలసినదిగా ముఖ్య ప్రణాళిక అధికారి యోగానంద్ ను ఆదేశించారు. ముఖ్య ప్రణాళిక అధికారి మాట్లాడుతూ కేంద్ర జల వనరుల శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తముగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి చిన్న తరహా నీటి వనరుల గణన(2000 హెక్టార్ ల లోపు లేదా 4942 ఎకర్స్ లోపు ) ఆయకట్టు గల వనరుల గణన చేయడము జరుగుతుందని తెలిపారు.మొదటి గణన 1986-87 ఆధార సంవత్సరముగ గణన చేయడము జరిగిందని, ప్రస్తుత గణన ఏడవది అని ఆయన చెప్పారు. ఈ గణనకు 2023-24 సంవత్సరమును ప్రమాణికముగా తీసుకోవడం జరిగిందన్నారు. ఈ గణనతో పాటు, రెండవ జలాశయముల గణన, 1 వ స్ప్రింగ్ సేన్సస్ మరియు 1 వ సేన్సస్ అఫ్ మేజర్ మరియు మీడియం ఇరిగేషన్ (ఎం ఎం ఐ) పథకాలు కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ గణనకు 2023-24 సంవత్సరము నాటికి అన్ని గ్రామాలలో ఉన్న భూగర్భ జల వనరులు మరియు ఉపరితల నీటి పథకాల యొక్క పూర్తి వివరములు సేకరించడం జరుగుతుందన్నారు. 7 వ చిన్న తరహ సాగు నీటి వనరుల గణన, 2 వ జలాశయముల గణన ఎలాంటి పేపర్ ను ఉపయోగించకుండా స్మార్ట్ ఫోన్ లోని యాప్ ద్వారా పూర్తిగా డిజిటల్ పద్దతిలో నిర్వ హించ బడుతాయని, డేటా ఎంట్రి, స్క్రుటిని తదితర ప్రక్రియలన్నీ మొబైల్ యాప్ ద్వారానే జరుగుతాయన్నారు. 7 వ చిన్న తరహ సాగు నీటి వనరుల గణన మరియు 2 వ జలాశయముల గణన కోసం తహసిల్దార్ ఆఫీస్ లో పని చేస్తున్న జిపిఎస్లు, డి ఆర్ డి ఓ లో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ ఫీల్డ్ టెక్నిక్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో పని చేయుచున్న, పంచాయతి కార్యదర్శులు మరియు వ్యవసాయ శాఖ లో పనిచేయు చున్న ఏఈఓస్ లు ఎన్రోల్మెంట్ లుగా, మరియు ఏ ఈ ఈ, ఇరిగేషన్ ఎంపీఎస్ఓ లు పర్యవేక్షకులుగా తీసుకోని గణన పూర్తీ చేయాలని .తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ గణన చాలా సున్నితమైనదని మండల స్థాయిలో గణన చేసె జిపిఎస్ , పంచాయతి కార్యదర్శులు, ఏ ఈ ఓస్ లకు మరియు గ్రామీణ అభివృద్ధి శాఖకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఫీల్డ్ టెక్నీషియన్ లకు శిక్షణ తరగతులు పక్కగా నిర్వహించాలని ఆదేశించారు. అందరూ సమన్వయ సంఘ సభ్యులకు తమ శాఖకు చెందిన పూర్తి సమాచారాన్ని ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని ఆదేశించారు.ఈ సమావేశంలోవిద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్, వెంకట్ రమణ,చిన్నతరహా నీటిపారుదల కార్యనిర్వాహక ఇంజనీర్ . బాల్ రాజ్,జిల్లా భూగర్భజలవనరుల శాఖ అధికార రవి, పంచాయత్ రాజ్ డీ ఈ ఈ ఎం ఎ. జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

# బాంబు పేలుళ్లపై విమర్శలు అర్ధరహితం

## సోషల్ మీడియా విమర్శలపై మండిపడ్డ ఎంపి



సంగారెడ్డి,

ఢిల్లీ ఎర్రకోట బాంబు పేలుళ్ల ఘటనని పలువురు ప్రముఖులు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వానికి పలువురు సోషల్ మీడియా వేదికగా మద్దతు తెలుపుతున్నారు. అయితే పేలుళ్ల ఘటనలో ఎవరున్నా వదలబోమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్రంగా హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం 12 మంది చనిపోయారు. అయితే, ఢిల్లీ బాంబు పేలుళ్ల ఘటనపై బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో బీజేపీ ప్రభుత్వంపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా బుధవారం సంగారెడ్డిలోని ఐబీ నుంచి కలెక్టరేట్ వరకు 'సర్దార్ - ఏక్తా' పాదయాత్ర జరిగింది. ఈ పాదయాత్రలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడారు. బాంబు పేలుళ్లతో బీజేపీకి ఏం సంబంధమని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్నికలు వస్తే బ్లాస్టులు జరుగుతు న్నాయని కొంతమంది సోషల్ మీడియాలో నీచంగా మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంతకంటే దేశద్రోహం ఇంకొక్కటి ఉండదని స్పష్టం చేశారు. పేలుళ్లకు కారణమైన వారి వెనుక బీజేపీ హస్తం ఉందని ఎవరైతే నీచంగా మాట్లాడుతున్నారో.. ఈ విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని హితవు పలికారు. అలాంటి వ్యక్తులను ఎవరూ సమర్థించవద్దని సూచించారు. చేతిలో ఫోన్ ఉందని కొంతమంది ఇష్టం వచ్చినట్లుగా పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. బాంబులు పేల్చాలని ఓ వర్గం వాళ్లు కుట్ర పన్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు.













# తండ్రి కి తల కొరివి పెట్టిన పెద్ద కూతురు "నాగమణి"

. కాడి మోసిన చిన్న "కూతుళ్ళు"





అక్షర కలం/ కారేపల్లి:

ఖమ్మం: ఖమ్మం జిల్లాలోని కారేపల్లి మండలం సీతారాంపురం గ్రామంలో అయితరాజు బుచ్చాలు అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో తన కూతుళ్లు కాడి మోసి తన భౌతిక కాయాన్ని తీసుకుని అంతిమ యాత్రలో పాల్గొని దహన సంస్కారం చేసినారు. కారేపల్లి మండలం లోని సీతారాంపురం గ్రామానికి చెందిన అయితరాజు బుచ్చాలు అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో మృతునికి కేవలం కుమార్తెలు మాత్రమే ఉండటం తో వారే తన తండ్రికి అంతిమ యాత్ర చేసి తమ తండ్రి ఆత్మ పున్నామ స్వర్గంకి సమర్పించి దహన సంస్కారం తనకు కుమార్తెలు ఉన్న క్రమంలో వారే కాడి మోసి తమ పితృ బౌతిక కాయాన్ని అంతిమ యాత్ర చేసి కన్నీటి వీడ్కోలు పలికారు .

## మత్స్య కార్మిక సొసైటీలకు ఉచిత చేప పిల్లల పంపిణీ.

చిట్యాల,: (నవంబర్ 12) అక్షర కలం

తెలంగాణ ప్రభుత్వం ద్వారా మంజూరైన ఉచిత చేప పిల్లలను మత్స్య కార్మిక సొసైటీ లకు సుమారు 11 లక్షల చేప పిల్లలు (బొచ్చ,రవ్వ,బంగారు తీగ)ను జిల్లా మత్స్య సహకార శాఖ ఆధ్వర్యంలో చిట్యాల మండలం లోని వివిధ గ్రామాల చెరువులలో చేప పిల్లలను విడుదల చేశారు ఈ సందర్భంగా మత్స్య కార్మికులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి మత్స్య కార్మికుల సంక్షేమం కోసం, ఆర్థిక అభివృద్ధి పురోగతికై ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం గొప్ప పరిణామమని,



నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం పిల్లాయిపల్లి కాలువ, దర్మారెడ్డి పల్లి కాలువ ద్వారా చెరువులను నింపుటక అహర్నిశలు కృషి చేసారని ఎమ్మెల్యేకి రైతులు, మత్స్య కారుల పక్షాన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ చింతారెడ్డి ప్రియాంక, రేణుక ,అలీ, వివిధ గ్రామాల మత్స్య పారిశ్రామిక సొసైటీల అధ్యక్షులు పాల్గొన్నారు.

# గుండ్రాంపల్లి నెట్ సెంటర్ లో చోరీ

చిట్యాల : అక్షర కలం,



నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో ఓ నెట్ సెంటరు లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు గత కొద్ది కాలంగా గ్రామంలో గోపగోని శేఖర్ అనే యువకుడు నెట్ సెంటర్ ను నడుపుతున్నాడు. ప్రతిరోజు లాగానే మంగళవారం రోజున నెట్ సెంటర్ ను మూసివేసి ఇంటికి వెళ్ళాడు తెల్లవారి చూసేసరికి సెటర్ తాళం తెరచి ఉండడంతో చోరీకి గురైనట్టు గుర్తించాడు. ఈ చోరీలో సుమారు పదివేల నగదు ఎత్తుకెళ్లినట్లుగా బాధితుడు తెలియజేశాడు. ఈ సంఘటనపై స్థానిక చిట్యాల పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలియజేశాడు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

నకిరేకల్ నియోజకవర్గం : (నవంబర్ 12) , అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం శోభనాద్రిపురం గ్రామా శివారులో ఉన్న మూసి వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను రామన్నపేట పోలీసులు సీజ్ చేశారు. విశ్వసనీయ సమాచారం రావటం తో రామన్నపేట పోలీసులు శోభనాద్రిపురం గ్రామ శివారులు తనిఖీలు నిర్వహించగా రెండు ఇసుక లోడు తో ఉన్న ట్రాక్టర్లను పట్టుకున్నారు.



ఇసుకట్టు రావా నాకు చేస్తున్న విచారించగా ఎటువంటి అనుమతులు గుర్తించి ట్రాక్టర్లను సీజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామన్నపేట ఎస్సై డి నాగరాజు తెలియజేశారు చేసామని తెలియజేశారు. ఏవరైన ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మూసి వాగు నుండి ఇసుకను తరలిస్తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# రైతులు మద్దతు ధరతో పాటు, బోనస్ పొందాలి

తొందరపడి ధాన్యాన్ని ప్రైవేట్ లో అమ్ముకోవద్దు

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

చర్లపల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

కాలువలు పూర్తయితే చెరువులను నింపుతామని స్పష్టీకరణ

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తుఫాన్ కారణంగా ధాన్యం కొనుగోలు కొంచెం ఆలస్యమైందని, అందువల్ల రైతులు తొందరపడి ప్రైవేట్ లో అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేశారు.బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని చర్లపల్లి లో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి దాన్యం తేమశాతాన్ని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, హమాలీలతో ముఖాముఖి మాట్లాడారు. అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గడచిన 20 రోజులు వర్షానికి తడవడం వల్ల ఇబ్బందులు ఏర్పడ్డాయని, దానివల్ల ధాన్యం కొనుగోలు ఆలస్యమైందని, అయితే ప్రస్తుతం పరిస్థితులు బాగున్నందున ప్రతిరోజు 10,000 మెట్రిక్ టన్నులకు పైగానే ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతున్నదని, అయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్, అధికారులతో సమీక్షించి ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. అయితే రైతులు తొందరపడి ప్రైవేట్ లో ధాన్యం అమ్మవద్దని, రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన



కొనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దతు ధర పొందడంతో పాటు, బోనస్ ని పొందాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేసేందుకు రాత్రి, పగలు కష్టపడి పని చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. నల్గొండ నియోజకవర్గంలో బ్రాహ్మణ వెల్లేముల తో పాటు, కాలువలు పూర్తి అయితే చుట్టుపక్కల ఉన్న చర్లపల్లి, మర్రిగూడెం, అన్నేపర్తి, కంచనపల్లి చెరువులను నింపుతామని, తద్వారా భూగర్భ జలాలు పెరగడమే కాకుండా, చుట్టుపక్కల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని అన్నారు. ఇందుకు సంబంధించి భూసేకరణకు 17 కోట్ల రూపాయలు అందుబాటులో ఉన్నాయని, సాధ్యమైనంత త్వరగా దీనిని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. తన హాయంలోనే తీసుకువచ్చిన ఎస్ఎల్బిసి టన్నెల్ దురదృష్టకర సంఘటన వల్ల కూలిపోవడంతో పనులు ఆగిపోయాయని, అయితే తిరిగి ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా మాగ్నెటిక్ సర్వేను ప్రారంభించడం జరిగిందని, రెండు సంవత్సరాలలో ఎస్ఎల్ బి సి టన్నెల్ పూర్తయితే ప్రతి సంవత్సరం 2 పంటలకు సాగునీరు అందుతుందని, ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని, భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డి.ఎస్.ఓ వెంకటేష్, ఉన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# మిల్లర్లు ధాన్యం కొనుగోలును సవ్యంగా పూర్తి చేయాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

సీసీఐ నిబంధనల సడలింపు కు సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి నివేదన

నైట్ షిఫ్ట్ లు ఏర్పాటు చేసి హమాలీలు పనిచేసే విధంగా చూడాలని ఆదేశం






అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

అధికారులు, రైస్ మిల్లర్లు రాత్రి, పగలు పనిచేసి ధాన్యం కొనుగోలును సవ్యంగా పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. బుధవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ధాన్యం, పత్తి సేకరణ, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు, రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. అకాల వర్షాలు, తుఫాన్ వల్ల ధాన్యం సేకరణలో ఇబ్బందులు ఏర్పడ్డాయని, రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలన్నారు. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున, అవసరమైతే లైట్లు ఏర్పాటు చేసి రాత్రి, పగలు ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. వచ్చే నెల రోజులపాటు కొనుగోలు కేంద్రాలకు దాన్యం ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ధాన్యం సేకరణను పూర్తిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని, మిల్లర్లు రైతులను ఏలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం అన్లోడ్ చేసుకోవాలని, ఈ విషయంలో రైతులకు పూర్తి సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తేమ, తరుగు, తాలు వంటి విషయాలతో రైతులను సతాయించవద్దని ఆయన కోరారు. ఎండలు బాగా వస్తున్నందున రైతులు పగటిపూట ధాన్యాన్ని అరబెట్టుకోవాలని, సరైన తేమ వచ్చిన వెంటనే అమ్ముకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లను, ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలను ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు టార్పలిన్లను తెప్పించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలు, మిల్లులలో నైట్ షిఫ్ట్ లు ఏర్పాటు చేసి హమాలీలు పనిచేసే విధంగా చూడాలని, రాష్ట్రంలోనే నల్గొండ జిల్లా ధాన్యం సేకరణలో రెండవ స్థానం పొందినని, దీన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోలును సవ్యంగా చేయాల్సిందిగా కోరారు. పత్తి కొనుగోలపై మంత్రి సమీక్షిస్తూ సీసీఐ నిబంధనల సడలింపు కు సంబంధించి ఇదివరకే కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయం తీసుకోవాల్సిన అంశాలు ఉన్నామని, పత్తి కొనుగోలు విషయంలో ఇదివరకే మిల్లర్లతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఈ వానాకాలం లో జిల్లాలో 6,50,000 మెట్రిక్ టన్నుల ధాన్యం రానున్నదని, నల్గొండ నియోజకవర్గంలో ఎక్కువగా దొడ్డు ధాన్యం వస్తున్నదని, ఇప్పటివరకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అన్ని కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, నాగార్జునసాగర్ కమాండ్ ఏరియాలో ఇప్పుడిప్పుడే ధాన్యం కొనుగోలు ప్రారంభమవుతున్నాయని, తుఫాను వల్ల ధాన్యం సేకరణకు ఇబ్బంది కలిగిందని, అయినప్పటికీ 40 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి చేయడం జరిగిందని, ఈ సీజన్లో ఒక్కరోజు 36 కోట్లు చెల్లించిన దాఖలాలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో తుఫాను వల్ల తడిసిన 4600 మె. టన్నుల ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయడం జరిగిందని, జిల్లాలో గోదాం సమస్యను దృష్టిలో ఉంచుకొని పెద్ద వేర్ హౌస్ గోదాం నిర్మాణం అవసరమని, సైలోసిస్టంలో గోదాము ఏర్పాటు చేయాల్సి ఉందని మంత్రికి విజ్ఞప్తి చేశారు. రైస్ మిల్లర్లు నారాయణ, భద్రం, ఇంద్రసేనారెడ్డిలు మాట్లాడుతూ బాయిల్డ్ రైస్ కోట జిల్లాకు ఎక్కువగా ఇప్పించాలని, బకాయి ఉన్న మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ బకాయిలను వెంటనే ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై మంత్రి స్పందిస్తూ జిల్లాకు బాయిల్డ్ రైస్ కోటా ఎక్కువగా ఇచ్చే విషయం రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడుతామని, అదేవిధంగా పత్తి కొనుగోలు విషయమై ఢిల్లీలోని అధికారులతో ఇదివరకే మాట్లాడడం జరిగిందని, బకాయిల విషయంలో ఎఫ్సీఐ అధికారులతో మాట్లాడి ఇప్పించే ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, పౌరసరఫరాల జిల్లా అధికారి వెంకటేష్, జిల్లా మేనేజర్ గోపికృష్ణ, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిసీఓ పత్యా నాయక్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# బాల్య వివాహ రహిత ఖమ్మం జిల్లా మన అందరి లక్ష్యం కావాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం: ఖమ్మం జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకై వందరోజుల ప్రచార ఉద్యమ గోడ పత్రికను బుధవారం ఆయన తన చాంబర్లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... బాల్యవివాహాలు లేని తెలంగాణ లక్ష్యం లో భాగంగా ఖమ్మం జిల్లాను బాల్య వివాహ రహిత మొట్టమొదటి జిల్లా గా తెలంగాణలో కీర్తికెక్కెలా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, జిల్లా ప్రజలు, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆడపిల్లల సర్వతోముఖాభివృద్ధికి బాల్య వివాహాలు అడ్డుగోడలు కాకూడదని వారిని పుట్టనిద్దాం.. చదవనిద్దాం.. ఎదగనిద్దాం.. అని తెలిపారు. ఎవరైనా బాల్యవివాహాలను చేయడానికి ప్రయత్నించిన, సహకరించిన చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని హెచ్చరించారు. బాలల యొక్క సమస్యలను 24 గంటలు పని చేసే చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమం నందు జిల్లా బాలల సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్, వి రాజేష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ చందు నాయక్, ఉమెన్ హబ్ బాధ్యులు సమ్రీన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర మరువలేనిది

## ఎంపీ, రాజ్యసభ సభ్యులు కే శ్రీదేవ్ సిన్హా జ్వాల



అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

జాతీయ సమైక్యత, దేశభక్తి ని పెంపొందించడం, ప్రత్యేకించి జాతిని ఏకీకృతం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పాత్ర మరువలేనిదిఎంపీ, రాజ్యసభ సభ్యులు కే శ్రీదేవ్ సిన్హా జ్వాల అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ని పురస్కరించుకొని ప్రజలలో జాతీయ సమైక్యతను, దేశభక్తిని పెంపొందించేందుకుగాను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మై భారత్, ఎన్ఎస్ఎస్ సహకారంతో బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం లోని ఎన్జి కళాశాల మైదానంలోఏర్పాటు చేసిన "సర్దార్ ఏ150 యూనిట్ మార్చ్" ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పటేల్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో జాతి నిర్మాణంలో యువతను ప్రోత్సహించడం, యువత ఆలోచనల ను ఆచరణలో పెట్టి దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూనిట్ మార్చ్ కు హాజరైన అధికారులు, విద్యార్థులు ,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రమాణం చేశారు. ఈ యూనిట్ మార్చ్ నాగార్జున డిగ్రీ కళాశాల నుండి బయలుదేరి గడియారం సెంటర్, ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్. ఆర్డీవో వై. అశోక్ రెడ్డి , డి.ఎస్.పి శివరాం రెడ్డి, జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి అక్బర్ అలీ, మై భారత్ స్టేట్ సభ్యులు అనుస్మాన్, ప్రసాద్ దాస్, యూత్ కో ఆర్డినేటర్ రాజేష్, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 21నతెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి



హైదరాబాద్ అక్షరకలం

తెలంగాణ ముదిరాజ్ మహాసభ తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి వైస్ చైర్మన్ డాక్టర్‌బండా ప్రకాష్ ముదిరాజ్‌గారి ఆదేశాల మేరకు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యవర్గం పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ నవంబర్ 21 మత్స్యకారుల దినోత్సవం మరియు తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ముదిరాజ్ మత్స్యకారులు జెండా ఎగురవేసి అన్ని గ్రామాల్లో పండగల జరుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ముదిరాజుల కు మరియు బీసీలకు ఇచ్చినా హామీలు హామీలునెరవేర్చాలని మీడియా సమావేశంలో డిమాండ్ చేయడం జరిగింది ఈగ్రామ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# పాలకీడు మండలాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి

## రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి యన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట అక్షరకలం

పాలకీడు మండలంలో పలు రోడ్డు పనులకు అలాగే సబ్ స్టేషన్ నిర్మాణం పనులకు ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు.పాలకవీడు మండలం, మూసి ఒడ్డు సింగారంలో రూ. 01.08 కోట్లతో మూసి ఒడ్డు సింగారం నుండి రోళ్ల వారి గూడెం వరకు బీటి రోడ్డు,యల్లాపురం లో రూ. 03.02 కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి అలాగే బెట్టే తండాలో రూ. 03.50 కోట్లతో బెట్టెతండ నుండి శూన్య పహాడ్ వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గిరిజనులు ఎక్కువగా ఉండే పాలకీడు మండలంలో రూ.400 కోట్లతో 10,000 ఎకరాలకు నీరు అందించే జవహర్ జానపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో పూర్తయి గిరిజన రైతులకు సాగునీరు అందజేసి మండలాన్ని సస్యశ్యామలం చేస్తానన్ని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వ్యవసాయ, గృహ అవసరాలకు ఎలాంటి అంతరాయము లేకుండా మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు నూతన సబ్ స్టేషన్ లు నిర్మించామని మంత్రి తెలిపారు. కష్ట కాలంలో పాలకీడు మండలం నాకు అండగా ఉందని కృతజ్ఞతగా మీ ఉత్తమన్న ఈ ప్రాంత ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు నిరంతరం కృషి చేస్తాడని ఇంకా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి కే నరసింహ, ఆర్డీఓ శ్రీనివాసులు,పీ ఆర్ ఈ ఈ వెంకటయ్య, టి జి ఎస్ పీ డి సి యల్ డి ఈ వెంకట కిష్టయ్య,తహసీల్దార్ కమలాకర్,అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.



# వయోవృద్ధుల వారోత్సవాలను విజయ వంతం చేయాలి

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి)



నారాయణ పేట జిల్లాలో ఈ నెల 12 నుంచి 19 వరకు నిర్వహించే వయోవృద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ సంచిత్ గా%శీ%గ్వర్ తో కలిసి వయో వృద్ధుల వారోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 12 నుంచి 19 వరకు వారం రోజుల పాటు వారోత్సవాలు కొనసాగుతాయని ఆమె తెలిపారు. జిల్లాలోని వయో వృద్ధులు వారోత్సవాలలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో డీ పీ ఆర్ వో రషీద్, డిప్యూటీ డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శైలజ, ఎఫ్ ఆర్ ఓ సాయి, డీ సీ పీ వో కరిష్మా పాల్గొన్నారు. కాగా వారోత్సవాలలో భాగంగా ఈ నెల 12 న ప్రారంభోత్సవ వేడుక, 13 న వయో వృద్ధులకు ఆటల పోటీల వినోదాల కార్యక్రమాలు, 14న ఉచిత ఆరోగ్య శిబిరం, 15న వాకతాన్ సీనియర్ సిటిజన్ హక్కుల పై అవగాహన ర్యాలీ, 17న జిల్లా స్థాయి లో వృద్ధుల చట్టాలపై ఆరోగ్యం, చురుకైన వృద్ధాప్యం పై అవగాహన కార్యక్రమం, 18న గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధుల అవగాహన కార్యక్రమం, 19న జిల్లా స్థాయిలో తెలిపారు.

# మైనర్, రాష్ డ్రైవింగ్ పై నందికొండ పోలీసుల నజర్

## లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు- ఎస్సై ముత్తయ్య

అక్షర కలం నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ పరిధిలో మైనర్, రాష్ డ్రైవింగ్ లపై పోలీసులు దృష్టి సారించారు. గత కొన్ని రోజులుగా మైనర్ రాష్ డ్రైవింగ్ లపై వార్తాపత్రికలలో వస్తున్న కథనాలకు స్పందించిన నాగార్జునసాగర్ టౌన్ ఎస్సై ముత్తయ్య బుధవారం తన సిబ్బందితో కలిసి గవర్నమెంట్ జూనియర్ కళాశాల, బస్టాండ్ తదితర ప్రాంతాల వద్ద లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు, మైనర్లు వాహనాలు నడిపితే



వాహన యజమానులకు, తల్లిదండ్రుల పై కేసులు బుక్ చేస్తామని తెలిపారు. రాష్ డ్రైవింగ్ తో పాదచారులకు, ఇతర వాహనదారులకు ఇబ్బంది కల్పిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని త్రిబుల్ రైడింగ్ చట్టరీత్యా నేరమని, ఎవరైనా మైనర్, రాష్, త్రిబుల్ రైడింగ్ చేస్తూ వాహనాలు నడిపితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

# రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతం

## సకల సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య

## రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి






**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 12:**

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను అభివృద్ధి చేసి సకల సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో నూతనంగా నిర్మించిన జూనియర్ కళాశాల గదులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేస్తూ, అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను అభివృద్ధి చేసి సకల సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకుని విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించాలని, ఉన్నత స్థాయిలో రాణించాలని తెలిపారు. విద్య ఎంతో శక్తివంతమైనదని, క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్తు బంగారు మయమవుతుందని తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, చదువుకోవడమే కాకుండా తమ తల్లిదండ్రులకు సహాయంగా నిలవాలని, విద్యతోపాటు క్రీడారంగంలో రాణించాలని తెలిపారు. సాఫ్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని, తద్వారా ఆత్మవిశ్వాసం కలుగుతుందని, క్రమశిక్షణతో మంచి నైపుణ్యం పొందాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం 51 వేల మంది ఉపాధ్యాయులను నియమించిందని తెలిపారు. పాఠశాలలలో అవసరమైన ఫర్నిచర్, ఉపాధ్యాయులు, మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పిస్తుందని తెలిపారు. 2.5 కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులతో అదనపు గదులు నిర్మించడం జరిగిందని, రామకృష్ణాపూర్ లోని గురుకుల పాఠశాలలో 30 లక్షల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు 15 రోజులలో ప్రతిపాదనలు అందించాలని, విద్యార్థులకు చదువుకునేందుకు మంచి వాతావరణం కల్పించాలని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యలో అభివృద్ధి చెందేలా కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం వైద్య, విద్యా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, ప్రహరీ గోడ, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు ఇతర సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు. 2.5 కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన జూనియర్ కళాశాల అదనపు గదులలో తరగతి గదులు, పరిపాలనా విభాగం, ల్యాబ్ ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య 3 శాతం పెరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో 6 వేల నుండి 7 వేల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో ఆశ్రమ పాఠశాల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, కోటపల్లి మండలంలోని ఆశ్రమ పాఠశాలలో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. భీమారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, చెన్నూరు బాలికల ఆశ్రమ పాఠశాలలో పనులు జరుగుతున్నాయని, జైపూర్ లోని ఎస్సి సంక్షేమ వసతి గృహం కొరకు సిఎస్ఆర్ నిధులు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పనులు పురోగతిలో ఉన్నాయని, త్వరగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి రోజు వారు పాఠశాలకు హాజరయ్యేలా పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో విద్య అభ్యసించి ఎంబిబిఎస్ సీటు సాధించడం అభినందనీయమని, ఈ విషయాన్ని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని చదువులో రాణించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేందుకు ప్రతి ఒక్కరికి అవకాశం ఉందని, సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం 41 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మదాసి కురువ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతి పత్రం.



(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి)

మదాసి కురువ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కి వినతి పత్రం ఎస్సీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్పష్టమైన సర్కార్ గెజిట్ ఎస్సీకమిషన్ మెమో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికి మదాసి కురువ మదారి కురువలకు ఎస్సీ కులపత్రాలు జారీ చేయకుండా రెవెన్యూ అధికారులు రాజ్యాంగ విరుద్ధంగా మరియు అమానవీయంగా వ్యవహరిస్తున్నారని సంఘం తీవ్రంగా ఆక్షేపించింది మదాసి కురువ మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం విజ్ఞప్తిచేస్తూ రెవెన్యూ అధికారులు ఇకనైనా ముఖ్యమంత్రి గారి మాటలకు గౌరవం ఇచ్చి మదాసి కురువ మదారి కురువలకు ఎస్సీ కులపత్రాలు తక్షణం జారీ చేయాలని కోరుతున్నారు అలాగే కులపత్రాల జారీని కోనసాగించకపోతే మదాసి కురువ మదారి కురువ సంఘం ఉద్యమం మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించింది లేనిచో ఈ నిర్లక్ష్యం వలన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మచ్చ తెచ్చే ప్రమాదం రెవెన్యూ అధికారుల పెనే మిగులుతుందని సంఘం స్పష్టం చేసింది మదాసి కురువ మదారి కురువ ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హెూదాలో కొల్లాపూర్ సభలో రెవెన్యూ అధికారులు కలెక్టర్లు సభా వేదిక పైనే ఉన్న సమయంలో మదాసి కురువలు మదారి కురువలు విద్యలో జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలి అని తమ ఆకంక్షను వ్యక్తం చేసిన విషయం అందరికి తెల్సిందే అయితే ముఖ్యమంత్రి గారి ఈ ఆశయానికి విరుద్ధంగా రెవెన్యూ అధికారులు మౌనం ప్రదర్శించడంఆందోళనకర విషయం స్పష్టమైన సర్కార్ గెజిట్ ఎస్సీ కమిషన్ మెమో కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పోరాటానికి సిద్ధంగా ఉన్న మదాసి కురువ సంఘాలు నారాయణ పెట జిల్లా అధ్యక్షులు సి హెచ్ వెంకటయ్య జిల్లా ప్రధాన కర్యదర్శి గడ్డం తిప్పణ్ణ నారాయణ పెట .య కే రములు .నియోజకవర్గం అధ్యక్షులు సింగారం కె హన్మంతు ఉప్పధ్యక్షులు మాలె నర్సింహా, గౌరవ అధ్యక్షులు వెంకటప్ప, ప్రధాన కార్యదర్శి సిందు అమ్మ కోళ్ళ నర్సిమ్మా, మడల అధ్యక్షులు భైయిరం కోండ వెంకటప్ప గ్రామ అధ్యక్షులు రమేష్ ,అది రెడ్డి మలెష్, కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# పెద్ద కాపర్తి లో శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయ భూముల రీ సర్వే



చిట్యాల : (నవంబర్ 12) అక్షర కలం,

నల్గొండ జిల్లా చిట్యాల మండలంలోని పెద్ద కాపర్తి గ్రామంలో ఉన్న శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయానికి చెందిన భూములను ఆక్రమించకుండా పరిరక్షించేందుకే సర్వే చేస్తున్నట్లు డివిజనల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ పవన్ అన్నారు. బుధవారం పెద్దకాపర్తి గ్రామం లో గల శ్రీ తిరుమలనాథ స్వామి భూములను ఆయన రీ సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సర్వే నెంబర్ 201/ప1/1 మరియు 201/ప1/2 లలో మొత్తం 77 ఎకరాల 33 గుంటల భూమి రికార్డులో ఉందని ఆ భూమి ఇటీవల కాలంలో కొంతమంది కబ్జా చేసినట్లు గ్రామస్తులు పలుమార్లు కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లడంతో నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ సర్వే చేపట్టినట్లు తెలిపారు. దేవాదాయ భూమిని పూర్తిగా సర్వే చేసి హద్దులు నిర్ణయించడమే కాకుండా ఫెన్సింగ్ వేయనున్నట్లు తెలిపారు. దేవాలయ భూమి అక్రమార్కుల చేతిలో కబ్జా అయినట్లు తేలితే వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా అట్టి భూమిని స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రజనీకాంత్, దేవదాయ శాఖ అధికారి సునీత, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అంబటి నాగిరెడ్డి, గ్రామస్తులు చేకూరి గణేష్, మాజీ ఉపసర్పంచ్ పొట్లపల్లి స్వామి, పొట్లపల్లి నరసింహ, పొట్లపల్లి సుభాష్, ఏర్పుల యాదయ్య, ఏర్పుల దామోదర్, ఏర్పుల రాకేష్, మాచర్ల యాదగిరి, పొట్లపల్లి మురళి, లు పాల్గొన్నారు.

# ' కలల సందుక ' పుస్తకావిష్కరణ

చిట్యాల , అక్షర కలం



నల్గొండ జిల్లా చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామానికి చెందిన దివంగత కవి డాక్టర్ మండల స్వామి రచించిన 'కలల సందుక' కవిత్వ సంపుటిని బుధవారం తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం రాత్రి హైదరాబాదులోని రవీంద్రభారతిలో జరిగిన ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ దివంగత డాక్టర్ మండల స్వామి కవిగా, రచయితగా, కథకుడిగా, పరిశోధకుడిగా బహుముఖమైన కృషిచేసిన వ్యక్తి అని ఆయన మరికొంత కాలం జీవించి ఉంటే తెలుగు సాహిత్యం సుసంపన్నం అయ్యేదన్నారు. మండల స్వామి వృత్తిదారుల జీవితాలను సాహిత్య రూపంలో తనదైన శైలిలో నిలిపారన్నారు. ఆయన లేని లోటు సాహిత్య రంగాల్లో పూడ్చలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగేశ్వరం శంకరం, సంస్కృత ఆంధ్ర పండితులు మోత్కూరి నరహరి, పెరుమాళ్ళ ఆనంద్, తెలుగు సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ ఎన్ బాలా చారి, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, వేముగంటి మురళీకృష్ణ, బుద్ధి రాజు, ప్రవీణ్ కుమార్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, డాక్టర్ ఉప్పల పద్మ, డాక్టర్ కనకటి రామకృష్ణ, గడ్డం శ్రీను, బండారు శంకర్, కొండేటి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణి లక్ష్మి చెక్కులు అందజేత



అక్షర కలం ,ఆమనగల్లు : కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పేదింటి కుటుంబాలకు ఒక వరం లాంటిదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఓ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 76 మందికి రూ.76,08,816 ల చెక్కులను నారాయణరెడ్డి పంపిణీ చేశారు.ఈ పథకాన్ని ఆడపిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి....

## - కొల్చారం మండలంలో సత్య సాయి రైస్ మిల్, వరిగుంతం ఫ్యాక్స్ కొనుగోలు కేంద్ర పరిశీలనలో కలెక్టర్ వెల్లడి....

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....





కొల్చారం, నవంబర్ 12(అక్షర కలం):-

వడ్లు అమ్మిన రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు జమ అయ్యేవిధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కొల్చారం మండలంలో బుధవారం విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ ముందుగా సత్యసాయి రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల ధాన్యం పంపించారు, వాటిని ఎప్పుడు దిగుమతి చేసుకున్నారు వంటి అంశాలను ఆయన క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ తనిఖీలో ధాన్యం సేకరణ, నిల్వ ప్రక్రియలపై ఆయన ఆరా తీశారు. రైస్ మిల్లులో ధాన్యం దించుకుంటున్న విధానాన్ని పరిశీలించారు. ఏ లారీ కూడా 24గంటలకు మించి వెయిటింగ్ లో ఉండకూడదని అందుకు తగ్గట్టు గా రైస్ మిల్లర్లు హమాలీలని ఏర్పాటు చేసుకోవాలన్నారు.అనంతరం వరిగుంతం ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి కొనుగోలు నిర్వహణ తీరు సంబంధిత వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో 82 వేల 481 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని21,277మంది రైతులకు గాను 54 కోట్ల 52 లక్షల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు.రైతులు అహర్నిశలు కాయ కష్టం చేసి పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్మి మద్దతు ధర పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించడం జరుగుతుందని మిల్లర్లు సహకరించి త్వరితగతిన ధాన్యాన్ని దిగుమతి చేసుకొని వెంటనే లారీలను పంపించాలని సూచించారు.వడ్లు అమ్మిన రైతుకు ఇబ్బందులు లేకుండా సకాలంలో డబ్బులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తెచ్చాక నిబంధనల ప్రకారం.. తేమ, తాలు చూసుకొని వెంటనే తూకం చేయాలని సూచించారు. అంతేకాకుండా రైతులు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని వివరాలు సేకరించి వాటి ఆధారంగా రైతుకు సంబంధించిన ధాన్యం వివరాలు ఆన్లైన్ లో అప్లోడ్ చేసి త్వరగా డబ్బులు అకౌంట్ లో పడే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు నాణ్యమైన ధాన్యం విషయంలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, వరిగుంతం సీఈఓ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆకతాయిల ఆట కట్టించిన షీ టీం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 12:**

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు పార్క్ వద్ద వెకిలి చేష్టలకు పాల్పడుతున్న ఆకతాయిల ఆటలను జిల్లా షీ టీం సిబ్బంది అరికట్టారు. ఈ సందర్భంగా మంచిర్యాల షీ టీం ఎస్ఐ ఉషారాణి మాట్లాడుతూ, జిల్లా షీ టీం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన డెకాయ్ ఆపరేషన్ లో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో రాముని చెరువు పార్క్ వద్ద వెకిలి చేష్టలకు పాల్పడుతున్న ఆరుగురు ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని, అనంతరం వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా విద్యార్థినీలు ఆకతాయిల వేధింపులకు గురైతే డయల్ 100, రామగుండం షీ టీం నెంబర్ 6303923700 లకు ఫోన్ చేసి, వాట్సప్ లోనైన సమాచారం అందించాల్సిందిగా సూచించారు. మహిళలు, బాలికలు, విద్యార్థినీల భద్రతే షీ టీం లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీం సభ్యులు సతీష్, శ్రీలత లు పాల్గొన్నారు.



# కొల్చారం లోని హనుమాన్ గుడి వద్ద పాలాభిషేకం...

కొల్చారం, నవంబర్ 11(అక్షర కలం):-

మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం లోని హనుమాన్ గుడి వద్ద పాలాభిషేకం, సింధూర లేపనం, తమలపాకుల అర్చన, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం బుధవారం భక్తిశ్రద్ధలతో జరిగింది. శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి 18 సంవత్సరాల క్రితం కొల్చారం గ్రామానికి వచ్చి స్వామి వారి ఆశీస్సులతో నాలుగు దేవాలయాల నిర్మాణం జరిగింది. అందులో బస్టాండ్ నుంచి గ్రామంలోకి వెళ్లే రోడ్డు పక్కన హనుమాన్ దేవాలయం నిర్మాణం జరిగింది. శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి సూచన మేరకు పవిత్ర కార్తీకమాసం సప్తమి శుభ దినం బుధవారం నవంబర్ 12 వ తేదీన మన హనుమాన్ గుడివద్ద 365 లీటర్లు పాలాభిషేకం,వడల మాల, సింధూర లేపనం, తమలపాకుల అర్చన, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం గ్రామ పురోహితులు కోలాచల శ్రీనివాస శర్మ చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.



# డ్రగ్స్ పై అవగాహన సదస్సు






**అక్షర కలం, ఆమనగల్లు :**

గంజాయి,మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యనాథ్ చౌహాన్ అన్నారు. "డ్రగ్స్ వద్దు భవిష్యత్ ముద్దు" అనే నినాదం తో ఆమనగల్లు పట్టణం లోని కళ్యాణి గార్డెన్స్ లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథు లుగా సామజిక సేవకుడు పాపిశెట్టి రాము ఆబ్కారీ సీఐ బధ్య నాథ్ చౌహాన్ లు హాజరైనారు. ఈ సందర్బంగా సామాజిక సేవకులు పాపిశెట్టి రాము మాట్లాడుతూ... డ్రగ్స్ బారిన పడి విద్యార్థులు తమ బంగారు భవిష్యతున్ని పాడు చేసుకోవద్దని,అదే విధంగా అపరిచిత వక్తులులని నమ్మొద్దని, డ్రగ్స్ తీసుకునే కదలికల మీద ఎలాంటి అనుమానం ఉన్న వెంటనే పోలీసులకి ఫిర్యాదు చేయాలని రేపటి భవిష్యత్తుకి పునాదులైన విద్యార్థులు సంఘ టీతంగా ఉండాలని దేశ భవిష్యత్తుకి నాంది పలకాలని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు భారీ ర్యాలీతో నిర్వహించి, విద్యార్థులు వారి ఆటపాటలతో "డ్రగ్స్ వద్దు మన భవిష్యత్తు ముద్దు" అనే నినాదం నృత్యంతో డ్రగ్స్ గురించి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శాంతి రేఖ, టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనివాస్, తెలంగాణ యూనియన్ ఫిలిం డాన్సర్ ప్రభశంకర్, రాజు డాన్స్ మాస్టర్, టి ఎస్ ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ మీసాల వర్షిత్ (చిక్కి), లక్మాల్ల శివ, గర్ల్స్ హై స్కూల్ విద్యార్థులు, లిటిల్ స్కాలర్ హై స్కూల్ విద్యార్థులు, అరబిందో హైస్కూల్ విద్యార్థులు, వివేక విద్యా భారతి హై స్కూల్ విద్యార్థులు, ( లిటిల్ స్కాలర్ టెక్నో స్కూల్ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## భక్తి స్ఫూర్తితో 'జై శ్రీరామ్' ఇటుకల తయారీకి కలెక్టర్ ప్రత్యేక చర్యలు





**అక్షర కలం/ భద్రాచలం**

భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో "జై శ్రీరామ్" అచ్చుతో ఇటుకలను తయారు చేయుటకు అవసరమైన ప్రత్యేక మోల్డ్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, బెంగళూరులో ప్రత్యేకంగా తయారు చేయించి దేవస్థానం కు చేర్చడం జరిగింది. సంబంధిత సి ఎస్ ఈ బి. మిషన్‌ను కలెక్టర్ మంగళవారం భద్రాచలం పర్యటనలో భాగంగా ప్రత్యక్షంగా పరిశీలించారు.భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని జై శ్రీరామ్ అచ్చు ఉన్న ఇటుకలను తయారు చేసేవిధంగా కార్యాచరణను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన సూచనలను కలెక్టర్ టెంపుల్ ఈఓ దామోదర్ కి మరియు ఆలయ సిబ్బందికి ఆయన వివరించారు.

## విశ్రాంతి ఉద్యోగులు నిరసన



**అక్షర కలం /భద్రాచలం**

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ సమస్యల పై అనేకసార్లు ధర్నాలు, నిరసన లు చేసినను , పెండింగ్ డి. ఏ లు, పి. ఆర్.సి నీ అమలు చేయక పోవడం, రిటైర్ అయిన ఉద్యోగులకు రావలసిన బెనిఫిట్స్ ఇవ్వకపోవడం , హెల్త్ కార్డ్ లు మంజూరు చేయక పోవడం పట్ల మాకు ప్రభుత్వం అన్యాయం చేస్తున్నది. ఆ కారణంగా ఈ రోజున రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టి , సబ్ కలెక్టర్ కి మెమో రాండమ్ ఇవ్వనైనది. ఈ కార్యక్రమం లో ఆల్ పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు చల్ల గుళ్ళ నాగేశ్వర రావు, రాజబాబు,సుబ్బయ్య, వెంకటేశ్వర రావు,సుబ్రమణ్యం,నరసింహారావు, అలివేలు, రామ్ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ అందజేత



**అక్షర కలం, ఆమనగల్లు :**

పేదింటి కలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని, కాంగ్రెస్ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఓ మండపంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ను అందజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఇస్తూ ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా బీసీ జేఏసీ సమావేశము

**అక్షర కలం నల్లగొండ**

బీసీ సంక్షేమ సంఘం భవనంలో చక్రహరి రామరాజు గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42% రిజర్వేషన్లు అమలు చేయాలని, ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి పెంచడానికి, తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు అష్టాంగ ఆందోళనలలో భాగంగా ఈనెల 13 వ తేదీన (గురువారం) రోజున అనగా (13.11.25 గురువారం) రోజున రాష్ట్ర వ్యాప్తంగా జరిపే కార్యక్రమాలలో భాగంగా నల్లగొండ పట్టణంలో గడియారం చౌరస్తా వద్ద ఉదయం 10 గంటలకు బీసీల ధర్మ పోరాట దీక్షలు చేయుటకు నిర్ణయించడం జరిగిందికావున ఈ ధర్మ పోరాట దీక్షలలో వెలాధిగా పాల్గొని విజయవంతం చేయాలని బీసీ జేఏసీ నేతలకు, బీసీ సంఘాలకు, కుల సంఘాలకు, విద్యార్థి, యువజన, మహిళ, ఉద్యోగ సంఘాలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం.

## దేశ ప్రగతికి యువతే ప్రాణం

### డివైఎఫ్ఐ నూతన జండా దిమ్మె ఆవిష్కరణ




**అక్షర కలం/ కారేపల్లి:**

భారతదేశ అభివృద్ధికి, దేశ ప్రగతికి యువతే ప్రాణమని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్కే నాగుల పాషా అన్నారుభారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కారేపల్లి సినిమాలు సెంటర్లో ఏర్పాటు చేసిన నూతన జండా దిమ్మెను డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ ఆవిష్కరించి, ఆయనే అధ్యక్షత వహించిన సభలో ఎస్ కే నాగుల పాషా మాట్లాడుతూ కులము మతము ప్రాంతము అనే భేదం లేకుండా యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై 1980వ సంవత్సరంలో డివైఎఫ్ఐ ఏర్పడిందని, విప్లవ వీరులు స్వాతంత్ర పోరాట యోధులు చేగువేరా భగత్ సింగ్ ఆశయాల సాధనే లక్ష్యంగా ఏర్పడిన నాటి నుంచి విద్యా ఉపాధి కోసం పోరాడుతుందని తెలిపారు. నేడు భారతదేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు సంవత్సరానికి లక్ష ఇంటికో ఉద్యోగం వంటి నినాదాలతో అధికారంలోకి వచ్చి యువతను మోసం చేశాయని విమర్శించారు. చదువుకొని ఉద్యోగాలు లేక యువత తమ స్థాయికి తగిన ఉద్యోగం దొరకక సంఘవిద్రోహసేక్తులుగా మాదకద్రవ్యాలకు అలవాటు పడిపోతున్నారని ఈ సమస్య పరిష్కారానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం కృషి చేయకుండా యువతను తమ రాజకీయ అవసరాలకు వాడుకొని యువశక్తిని నిర్వీర్యం చేస్తున్నాయని కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇదే కోవకు చెందుతాయని విమర్శించారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై డివైఎఫ్ఐ పోరాడుతుందని యువత అందుకు సిద్ధం కావాలని నాగుల భాషా పిలుపునిచ్చారు. ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్తెనపల్లి నరేష్,కొర్లపాటి రాజేష్,మిట్టగనుపుల సాంబ,గజ్జల సంపత్, ఆదేర్ల నాగరాజు,%ూఖజూ% సలీం, వాడపల్లి ఉపేందర్, కాకాటి పృధ్వి, కాకాటి సాయి, హరి నాయక్, అహ్మద్ పాష, శ్రీధర్, ఎస్ నరేష్,రావుల వెంకటేష్,తుమ్మల నాగేశ్వరరావు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయటంలో పాలకుల చిత్తశుద్ధి లేదు.

**ఐద్వా నాయకురాలు**

**మహిళ హక్కుల హరిస్తున్న పాలకులు**

**ఐద్వా జాతీయ మహాసభలకు ప్రచారం**

**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి :ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయడం లేదు మోడీ విధానాలతో దేశంలో మహిళల హక్కులు రోజురోజుకు హరించుక పోతున్నాయని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ కొండబోయిన ఉమాపతి అవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఈనెల 25 నుండి 28వతేది వరకు జరగనున్న ఐద్వా జాతీయ మహాసభల విజయవంతం చేయాలన బుధవారం కారేపల్లి మండలం మాణిక్యరం గ్రామాలలో కరపట్టి సీతమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మెరుగు రమణ కొండబోయిన కొండబోయిన ఉమావతి మాట్లాడుతూ మహిళ రక్షణకు చట్టాలు ఉన్నా అగంతులకు పాలకులు కొమ్ముకాస్తుంటతో మహిళలకు రక్షణ కరువైందన్నారు. చట్ట సభలలో మహిళలకు రిజర్వేషన్ బిల్లుపై వామపక్షాలు మినహా మిగతా పార్టీలకు చిత్తశుద్ది లేదన్నారు. బాలికలపై హింస పెరిగిందని, మహిళల అశ్లీల చిత్రీకరణ నిరోధం, మహిళా భద్రతకు కఠినమైన చట్టాలు తేవాలని డిమాండ్ చేశారు. సామాజిక వ్యవస్థలో మార్పు రావాలని దానికి మహిళలు చ్కెతన్యవంతులుగా పోరాడాలన్నారు తెలంగాణలో ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలు ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగతా హామీలు అమల్లో చిత్తశుద్ధి లేదని తక్షణ హామీల అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మొదటి సారి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నఐద్వా జాతీయ మహాసభలకు జాతీయ అధ్యక్ష కార్యదర్శులు శ్రీమతి టీచరు. మరియం దావలె, కోశాధికారి ఎస్ పుణ్యవతి, ఉపాధ్యక్షురాలు సుధాసుందరరామన్ వంటి జాతీయ నాయకులు హాజరవుతారన్నారు. మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలనికోరారు. కార్యక్రమంలో పాయం వరలక్ష్మి కరపటి శాంతమ్మ చల్ల మల్లమ్మ ఈసాల కళావతి స్వరూప జ్యోతి పాల్గొన్నారు.



## ప్రజా ప్రభుత్వం ప్రజల మేలు కోరి పేద వారు కడుపు నిండా తినేలా సన్న బియ్యం పంపిణి

### రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి





**సూర్యాపేట అక్షర కలం**

గరిడేపల్లి మండలంలో పలు రోడ్ల నిర్మాణాలకు మంత్రి బుధవారం శంకుస్థాపన చేశారు. గడ్డిపల్లి గ్రామంలో గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల వరకు 8.28 కోట్లతో బీటీ డబల్ రోడ్డు నిర్మాణ పనులకు, పొనుగోడు గ్రామంలో పొనుగోడు పాత బస్టాండ్ నుండి మెయిన్ రోడ్ వరకు 50 లక్షల రూపాయలతో నిర్మించే 700 మీటర్ల రోడ్డుకు, పొనుగోడు గ్రామం నుండి అప్పన్నపేట వరకు 3.15 కోట్ల రూపాయలతో 4.5 కి. మీ.ల బీటీ రోడ్డు నిర్మాణానికి,మల్లయ్యగూడెం గ్రామం లో మల్లయ్య గూడెం నుండి పాత నేరేడుచర్ల వరకు 70 లక్షలతో నిర్మించే బి టి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గరిడేపల్లి మండల కేంద్రం లో గరిడేపల్లి నుండి అలింగాపురం వరకు 15.5 కి. మీ దూరాన్ని 30 కోట్ల రూపాయలతో నిర్మించిన డబులు బి టి రోడ్ ను ప్రారంభించారు. అనంత రం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ఈ రోడ్డు కిమీ కు 2 కోట్లు చొప్పున మొత్తం 30 కోట్లతో నాణ్యత తో నిర్మించామని రైతులు ట్రాక్టర్స్ కేజీ వీల్స్ తో రోడ్డు పై వెళ్లకుండా ప్రతి ఒక్కరు భాద్యత తీసుకోవాలని మంత్రి కోరారు. గరిడేపల్లి మండలంలో 200 కోట్లతో గడ్డిపల్లి లో యంగ్ ఇండియా రెసిడెన్సీ యల్ స్కూల్, కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారిని,పలు రోడ్లు నిర్మించి గరిడేపల్లి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.హుజూర్నగర్ లో 7.5 కోట్లతో జూనియర్ కాలేజీ, 4.5 కోట్లతో డిగ్రీ కాలేజీ నిర్మిస్తున్నామని,హుజూర్నగర్ 100 పడకల హాస్పిటల్ లో డయాలసిస్ సెంటర్, సి టి స్కాన్ ఏర్పాటు చేశామని నియోజకవర్గం వ్యాప్తంగా విద్య, వైద్యం, తాగు, సాగు, రోడ్లు ఇలా అన్ని రంగాలలో అభివృద్ధి చేసి హుజూర్నగర్ నియోజకవర్గం ను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని మంత్రి తెలిపారు.అంతకుముందు పొనుగోడు చెరువులో ఉచిత చేపల పంపిణి పథకాన్ని ప్రారంభించి చేప పిల్లలను చెరువులోకి విడుదల చేసారు ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్ పీ కే నరసింహ, ఆర్డీఓ శ్రీనివాసులు,ఆర్ %ు% బి ఈ ఈ సీతారామయ్య, పీ ఆర్ ఈ ఈ వెంకటయ్య, డి ఈ రమేష్, మత్స్యశాఖ అధికారి ు పాల్గొన్నారు.

## వాహన డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి:- మక్తల్ సీఐ రామ్ లాల్

**(అక్షర కలం, నారాయణపేట, జిల్లా ప్రతినిధి,)**



నారాయణపేట జిల్లా మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ రామ్‌లాల్ గారి ఆధ్వర్యంలో నేడు ఆటో, జీప్, బొలెరో మరియు ఇతర ట్రాన్స్‌పోర్ట్ వాహన డ్రైవర్లకు అవగాహన మరియు కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐ రామ్‌లాల్ మాట్లాడుతూ... ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వాహనాలు కెపాసిటీకి మించి ప్రయాణికులను తీసుకువెళ్తున్న ఘటనలు గమనించామని, ఇలాంటి చర్యలు డ్రైవర్లకూ, ప్రయాణికులకూ ప్రాణహానికరమని హెచ్చరించారు. ప్రతి డ్రైవర్ రోడ్డు భద్రత నియమాలు కచ్చితంగా పాటించాలి, వాహనాల సరైన మెయింటెనెన్స్ చేయాలి, మరియు ఓవర్‌లోడ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అలాగే మితిమీరిన వేగంతో వాహనాలు నడప రాదని తెలిపారు.

# పోగొట్టుకున్న 30 మొబైల్ ఫోన్లను బాధితులకు అప్పగింత

## ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 2938 మొబైల్ ఫోన్లను రికవరీ

## వివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

పోగొట్టుకున్న 30 మొబైల్ ఫోన్లను (సి ఈ ఐ ఆర్) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ బి. రామానుజ%శీ% తెలిపారు.పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను బాధితులు (సి ఈ ఐ ఆర్) పోర్టల్ ద్వారా ఫిర్యాదు చెయ్యాలని లేకుంటే గుర్తు తెలియని వ్యక్తులు మీ ఫోన్ ద్వారా క్రైమ్ లో పాల్గొన్నట్లయితే ఫోను యజమాని కి ఇబ్బంది కలుగుతుంది,( సి ఈ ఐ ఆర్) పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో బుధవారం యజమానులకు అడిషనల్







డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ... సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు ఎనిమిది లక్షల విలువ గల 30 ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు.ఒక్కొక్క మొబైల్ ఫోన్ యాబై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే మొబైల్ ఫోన్లు7998 పోగొట్టుకున్నట్లు ఈ ఐ ఆర్) పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 2938 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు.ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న...నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్త్తుందన్నారు.సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ ఇన్చార్జి హేమనాథ్ , టెక్నికల్ బృందాన్ని ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ అడ్మిన్ అభినందించారు.

# విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో ముందుండాలి..

**విద్యతోపాటు సమాజ సేవ అభినవ్ హై స్కూల్ ప్రత్యేకత...**

**అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు...**

**అలరించిన కూతురు.కృష్ణమూర్తి మిమిక్రీ ఆర్టిస్ట్....**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : విద్యార్థులు చదువుతోపాటు సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మంలోని పంపింగ్ వెల్ రోడ్ లోని అభినవ్ హై స్కూల్ స్కూల్లో జరిగిన ఆహార ధాన్యాలు వితరణ కార్యక్రమం సందర్భంగా జరిగిన విద్యార్థులో మాట్లాడారు. కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరంలో అభినవ్ స్కూల్ కు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, విద్యతోపాటు సమాజ సేవ పట్ల విద్యార్థులను చైతన్యం చేసే విధంగా వీరి బోధన సాగుతుందన్నారు.గతంలో ఈ స్కూల్ విద్యార్థులు పలుమార్లు అన్నం ఫౌండేషన్ కు విరాళాలు అందించడం ఎప్పటికీ మరువలేనన్నారు. చిన్న వయసులోనే సేవా కార్యక్రమాల పట్ల వారి దృష్టి మళ్లించడంలో, ఆ దిశగా విద్యార్థులను చైతన్యం చేయడంలో పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఇదే సేవా దృక్పథాన్ని




విద్యార్థులు భవిష్యత్తులోనూ కొనసాగించాలని సూచించారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద పడుతుందని, ఆ విధంగా విద్యార్థులను, మెరుగైన సమాజాన్ని నిర్మించడంలో ఈ పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషి అందరికీ ఆదర్శం అన్నారు. అభినవ్ స్కూల్ యాజమాన్యం పారుపల్లి రమణ, కరస్పాండెంట్ అరుణ కుమారి మాట్లాడుతూ తమ పాఠశాలలో విలువలతో కూడిన విద్యను అందించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పాఠశాల ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు, విపత్తుల సమయంలో నిరాశ్రయులకు అండగా నిలిచేందుకు విరాళాల సేకరణ, అభాగ్యులను ఆదుకునేందుకు సేవా కార్యక్రమాలు ఇలా ప్రతి కార్యక్రమంలో తమ పాఠశాల విద్యార్థులు ముందు వరుసలో ఉంటారని అన్నారు. ఇదే ఒరవడిని భవిష్యత్తులను కొనసాగిస్తామని తెలిపారు. ఒకవైపు చదువులో ఉత్తమ ఫలితాలు సాధించడంలోనూ తమ విద్యార్థులు అగ్ర స్థానంలో ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ కూతురు.కృష్ణమూర్తి విద్యార్థుల ముందు తన మిమిక్రీతో అలరించారు. విరివిగా పెద్ద సంఖ్యలో ఆహార ధాన్యాలు, సరుకులు సహకారం ఇచ్చన స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు అభినవ్ హై స్కూల్ కరస్పాండెంట్ పారుపల్లి అరుణ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# సైనిక్ స్కూల్ ఏర్పాటు అర్హత పరిశీలన ...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**దేశవ్యాప్తంగా పిపిపి మోడ్ లో 100 సైనిక్ స్కూల్స్ ఏర్పాటు**

**సైనిక్ స్కూల్ అర్హత పరిశీలనలో భాగంగా వెలుగుమట్లలోని శ్రీ చైతన్య విస్టా పాఠశాల తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ఖమ్మం జిల్లాలో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు అర్హత పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.సైనిక్ స్కూల్ అర్హత పరిశీలనలో భాగంగా వెలుగుమట్ల లోని శ్రీ చైతన్య విస్టా పాఠశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పిపిపి) మోడ్ లో 100 సైనిక్ స్కూల్ లు ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఖమ్మం నగరం వెలుగుమట్ల లోని శ్రీ చైతన్య విస్టా పాఠశాల సైనిక్ స్కూల్ క్రింద దరఖాస్తు చేసుకోగా, నేడు క్షేత్ర స్థాయిలో పాఠశాలను పరిశీలించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హత పరిశీలించి కమిటీ నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, కోరుకొండ సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ఎస్ఎస్ శాస్త్రి, జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైని, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి. హెచ్. రామకృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 15 నాటికి జాతర పనులు పూర్తి చేయాలి

**ఈ నెల 22 సీఎం రేవంత్ రెడ్డితో మాస్టర్ ప్లాన్ పై చర్చిస్తాం.**

**పూజార్ల అభిప్రాయం మేరకే గద్దెల ప్రాంగణం పునరుద్ధరణ పనులు**

**మీడియా సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సురేఖ,సీతక్క,అడ్లూరి లక్ష్మణ్**

**అక్షర కలం ములుగు/ మేడారం**

మహా జాతర సందర్భంగా మేడారం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జాతరకు పక్షం రోజుల ముందుగానే అన్ని పనులను పూర్తి చేస్తామని, గిరిజన పూజార్ల సూచన మేరకే



పునరుద్ధరణ పనులు చేపడుతున్నామని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ముందస్తు మొక్కులు చెల్లించుకునే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను పూర్తి చేస్తామని అన్నారు. బుధవారం రాష్ట్ర మంత్రులు సురేఖ, సీతక్క,అడ్లూరి లక్ష్మణ్ లతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.





రెండు వందల సంవత్సరాల కాలం పాటు నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని, 25 రోజుల క్రితం పనులు ప్రారంభం కాగా ఆయా పనులు వేగవంతంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, 10 కోట్ల మంది భక్తులు వచ్చిన వారికి సరిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. మేడారంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఈ నెల 22న ముఖ్యమంత్రి సమక్షంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఎంత డబ్బు ఖర్చు అయినా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గిరిజనుల సాంప్రదాయాలకు అనుగుణంగా అమ్మవార్ల గద్దెల ప్రాంతాన్ని తీర్చిదిద్దుతామని, అన్ని పనులను పూర్తి చేసి రానున్న మేడారం మహా జాతరను విజయవంతం చేస్తామని తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నయని, గతంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలను నేటి ప్రజా ప్రభుత్వం చేస్తున్నదని, చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్ర పండుగగా గుర్తించిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగ గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయకుండా అనుకున్న సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలోనే అమ్మవార్ల గద్దెల ప్రాంతం నుండి పాదయాత్ర ప్రారంభించారని, నేడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ అమ్మవార్లను దర్శించుకుని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ దేవుళ్ళ ప్రాంతాలలో ప్రతిపక్ష నాయకులు రాజకీయం చేయడం తగదని, చిత్తశుద్ధితో పనులు చేస్తున్న తమపై ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు. తమ గిరిజనుల సాంప్రదాయ పద్ధతి ప్రకారమే గద్దెల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని, గతంలోని పాలకులు అభివృద్ధి కార్యక్రమాల పేరిట కోట్లాది రూపాయలు ఖర్చు చేశారని ఆరోపించారు. గిరిజనుల అస్తిత్వం, ఆత్మగౌరవానికి విలువలు ఇస్తూనే పనులు కార్యక్రమాన్ని చేపట్టామని, మరో వారం రోజుల్లోగా గద్దెల ప్రాంతం ఒక రూపానికి వస్తుందని వివరించారు. భక్తులు విశ్వాసం నమ్మకంతో అమ్మవార్లను దర్శించుకోవడానికి వస్తున్నారని, వారి విశ్వాసం దెబ్బ తినకుండా ఆదివాసీల అస్తిత్వం కాపాడుకుంటూ పనులు పూర్తి చేస్తామని అన్నారు. విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామన్, ఎండోమెంట్ కమిషనర్ హరీష్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్, డిఎఫ్ వో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులు మరియు సిబ్బంది బాధ్యతతో పని చేయండి ..జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**అక్షర కలం /భద్రాచలం**

ఏజెన్సీ గ్రామాలలో పనిచేస్తున్న వైద్యాధికారులు మరియు సిబ్బంది బాధ్యతతో పనిచేయడం వలన మన జిల్లాకు మంచి పేరు వచ్చిందని ఇదే స్ఫూర్తితో వైద్యాధికారులు పనిచేసి ప్రజల యొక్క మన్ననలు పొందాలని ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో పనిచేసే వైద్యులకు సిబ్బందికి అభినందిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

మంగళవారం నాడు భద్రాచలంలోని ఏరియా ఆసుపత్రిని ఆయన సందర్శించి ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్ మరియు వార్డులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సి ఆర్ ఎం కామన్ రివ్యూ మిషన్ బృందం సభ్యులు భద్రాచలం ఆసుపత్రులలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారని, మారుమూల ప్రాంతాలలో కూడా స్పెషలిస్ట్ వైద్య సేవలు అద్భుతంగా అందుతున్నాయని కొనియాడారని అన్నారు. ఆస్పత్రులలో పని చేసే అన్ని స్థాయి సిబ్బంది శ్రద్ధ అంకితభావంతో సేవలు అందిస్తున్నట్లు తెలిపారని, మారుమూల ప్రాంతాలలోని ఆసుపత్రులతో పాటు ఏరియా ఆసుపత్రిలో కూడా స్పెషలిస్ట్ వైద్యులు మరియు డయాలసిస్ సెంటర్లు, రేడియాలజిస్టులు, ఐసీయూ నిర్వహణ ఆపరేషన్ థియేటర్ సేవలు బాగున్నాయని తెలిపారని ఆయన అన్నారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో శానిటేషన్ నిర్వహణ సరిగా లేకపోవడం, ఆస్పత్రులలోని వార్డులలో స్లాబ్ పెచ్చులు ఉ డడం గమనించి సంబంధిత వైద్య సిబ్బందిపై మండిపడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు వహించి ఇటువంటి జరగకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ రవిబాబు, ఆస్పత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, ఆర్ ఎం ఓ రాజేశ్వర్ రెడ్డి మరియు డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## వివో ఏ లకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

### జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మి నారాయణ.



**అక్షరకలం ప్రతినిధి, నల్గొండ**

తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షుడు సిహెచ్. దుర్గయ్య అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవన్ లో జరిగింది. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి కి అందజేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర వివోఏలకు మేం అధికారంలోకి వస్తే 18 వేల కనీస వేతనాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అమలు చేయలేదని విమర్శించారు. చాలీచాలని వేతనాలతో అర్ధాకలతో వివోఏలు పనిచేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వివోలకు సంబంధంలేని బుధవారం రివ్యూ మీటింగ్స్, ఉల్లాస్ యాప్ లో పని ఆపాలని, ఆన్లైన్ పని ఆపాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పై కార్మిక వర్గం కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ పెర్మనెంట్ ఇవ్వాలని పోరాడుతుంటే పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోట్స్ తెచ్చి కార్మిక వర్గాన్ని దోపిడీ చేయడం కోసం అవకాశం ఇచ్చారని విమర్శించారు.వెంటనే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరారు. వివో ఎలా సమస్యలన్నీ పరిష్కరించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్. దుర్గయ్య పొడిచేటి సులోచన, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు అనిమల్ల శేఖర్, కోశాధికారి ఆర్ రాజు నాయక్, నాయకులు రేణుక, ఎం మంగమ్మ, పడిశల సైదులు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని రిజర్వాయర్లకు, చెరువులకు మత్స్య శాఖ ద్వారా ఉచిత చేపల పంపిణీని విజయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్


**సూర్యాపేట అక్షర కలం**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కలెక్టర్ వి సి ఛాంబర్ లో వీడియో కాన్ఫి రెన్స్ ద్వారా పంచాయతీ, ఇరిగేషన్, అగ్రికల్చర్, మత్స్య శాఖ అధికారులు అలాగే సొసైటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. 80-100 మి.మి. ల పొడవు ఉన్న పెద్ద చేప





పిల్లలను పులిచింతల, యాతవాకిళ్ల రిజర్వాయర్లకు 37.99 లక్షల పెద్ద చేప పిల్లలు,186 శాశ్వత చెరువులకు 2.02 కోట్ల పెద్ద చేప పిల్లలు,35-40 మి.మి. ల పొడవు ఉన్న 97.67 లక్షల చిన్న చేప పిల్లల్లను 431 సీజనల్ కుంటల కు



మొత్తం 4.40 కోట్ల రూపాయలతో కట్ల(బొచ్చ), రోహు(మోష్), మృగాల (గడ్డిచెప ) జాతులకు చెందిన 3.3816 కోట్ల చెప పిల్లలను ఉచితంగా పంపిణి చేయటం జరుగుతుందని స్పష్టం చేశారు.సూర్యాపేట జిల్లాలో దాదాపుగా చెరువులు, రిజర్వాయర్లు నిండి ఉన్నాయని తెలిపారు. చేప పిల్లలు వేసేటప్పుడు చెరువులు మూడో వంతు నీరుతో నిండి ఉండాలని తక్కువగా ఉంటే చేప పిల్లలు విడుదల చేయరాదని, నీరు కాలుష్యం కాకుండా చూడాలని ఎక్కడ అయితే చేప పిల్లలు పంపిణీ చేస్తారో ఒకరోజు ముందుగానే ఆయా చెరువు సొసైటీ కమిటీకి సమాచారం ఇవ్వాలని తర్వాత రోజు ఉదయమే చేప పిల్లలను పంపిణీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.రిజర్వాయర్లు పరిధిలో జిల్లా మత్స్యశాఖ అధికారి, జిల్లా ఇరిగేషన్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, మత్స్యశాఖ పారిశ్రామిక సొసైటీ అధ్యక్షుడు,10 మంది లైసెన్స్ ఉన్న సభ్యులు లతో కమిటీ ఏర్పాటు చేయాలని, శాశ్వత చెరువులు సొసైటీ పరిధిలో జిల్లా మత్స్యశాఖ అధికారి లేదా అతని తరఫున ప్రతినిధి,ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, అట్టి చెరువు సొసైటీ ప్రెసిడెంట్,పదిమంది సభ్యులతో కమిటీ ఏర్పాటు అవుతుందనిఅలాగే సీజనల్ కుంటలలో జిల్లా మత్స్య శాఖ అధికారి తరపున ఒక ప్రతినిధి, పంచాయతీ కార్యదర్శి, ఏఈఓ, అట్టి చెరువు సొసైటీ ప్రెసిడెంట్,సొసైటీలోని 10 మంది సభ్యులతో కమిటీ ఏర్పడుతుందని తెలిపారు.ఆయా కమిటీ ఆధ్వర్యంలోనే చేప పిల్లలను రిజర్వాయర్లు ,చెరువులు కుంటలలో పంపిణి చేయాలని ఆయా కమిటీ ఆధ్వర్యంలోనే ఎన్ని పిల్లలు వేస్తున్నారో లెక్కించి వాటి యొక్క పరిమాణం బరువులు కొలవాలని అక్కడే అందరి సభ్యులతో సంతకం తీసుకోవాలని అట్టి వివరాలను టీ మత్స్య యాప్ లో అప్లోడ్ చేయాలని చెరువులో చేప పిల్లలను విడుదల చేసేటప్పుడు స్థానిక ప్రజాప్రతినిధుల్ని తప్పనిసరిగా ఆహ్వానించాలని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించడం జరుగుతుందని సొసైటీ సభ్యులు బాధ్యతగా వ్యవహరిస్తూ అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రతి ఒక్కరు చొరవ తీసుకుని చేప పిల్లలు మంచిగా ఎదిగేలా సహకరించి మత్స్య కారుల జీవనాధారం మెరుగుపడేలా చూడాలని, మంచిగా చేపలను పెంచటం ద్వారా ప్రజలకు పోషకాహారం అందించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా మత్స్యశాఖ అధికారి బి నాగులు నాయక్,సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## పత్తి కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి





**చెన్నూరు నవంబర్ 12 అక్షర కలం ప్రతినిధి:-**

చెన్నూరు మండలం శివలింగాపూర్ గ్రామంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులకు మద్దతు ధర ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే లభిస్తుందని స్పష్టం చేశారు. ఎవరూ మధ్యవర్తుల పాలవ్వకుండా రైతులు నేరుగా ప్రభుత్వ కేంద్రాలకు తమ పత్తి తేవాలని సూచించారు. గ్రేడ్%-% ఏ పత్తి క్వింటాలుకు రూ. 8100 చొప్పున ధరను కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అధికారులు తెలిపారు. మంత్రి అధికారులను ఉద్దేశించి, కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలనీ, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు.

# అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం- 2025 వారోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట అక్షర కలం**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ వి.సి చాంబర్లో బుధవారం మహిళా,శిశు ,వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించి సీనియర్ సిటిజన్స్ తో ఆయన సమావేశం నిర్వహించారు .నవంబర్ 12 నుండి నవంబర్ 19 వరకు నిర్వహించే వారోత్సవాల్లో భాగంగా మొదటి రోజు(నవంబర్ 12) పోస్టర్లను ఆవిష్కరించడం, 2 వ రోజు(నవంబర్ 13) జిల్లా స్థాయిలో వృద్ధుల చట్టాలపై ఆరోగ్యం మరియు చురుకైన వృద్ధాప్యం పై అవగాహన కార్యక్రమం,3వ రోజు( నవంబర్ 14) వృద్ధాశ్రమాల్లో ఆటల పోటీలు వినోద కార్యక్రమాలు,4వ రోజు (నవంబర్ 15) వాకథాన్ సీనియర్ సిటిజన్స్ హక్కులపై అవగాహన ర్యాలీ నిర్వహించాలని, 5వ రోజు(నవంబర్ 17) జిల్లా స్థాయిలో వయో వృద్ధుల చట్టం-2007 పై అవగాహన ఏర్పాటు చేయాలని, 6వ రోజు (నవంబర్ 18) గ్రామస్థాయిలో సర్పంచ్ మరియు ఇతర ప్రతినిధుల తో అవగాహన కార్యక్రమాలు మరియు ప్రతి గ్రామం లో హెల్త్ క్యాంపు లు ఏర్పాటు చేయాలని, 7వ రోజు( నవంబర్ 19) జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహణ చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు సీనియర్







సిటిజన్స్ ను కుటుంబ సభ్యులు ఇంట్లోనే మంచిగా చూసుకోవాలని,వృద్ధాశ్రమాలకు పంపించకూడదని, ప్రజావాణిలో సీనియర్ సిటిజన్స్ కు సంబంధించినవె ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. వయో వృద్ధుల కు సీనియర్ సిటిజన్ చట్టం ద్వారా కలిగే హక్కులను తెలియజేయాలని వారికి ఆరోగ్యం, పరిశుభ్రతపై కూడా అవగాహన కల్పించాలని, ఎవరికైనా ఏమైనా సమస్య లు ఉంటే 14567 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలనీ ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ కె సీతారామారావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వయో వృద్ధుల కొరకు ఉచిత వైద్య శిభిరాలు నిర్వహించాలని సీనియర్ సిటిజన్ యాక్ట్ పై అవగాహన కల్పించాలని అన్నారు.అనంతరం సూర్యాపేట జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. 1 నవంబర్ 2025 నుండి 31 జనవరి 2026 వరకు బాల్య వివాహాల నిర్మూలనకై 100 రోజుల ప్రచారోద్యమం గోడ పత్రికను ఆవిష్కరించారు. బాల్య వివాహాలు గురించి సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్ లైన్ 1098 కు తెలియజేయాలనీ విషయాలు గొప్యంగా ఉంచుతామని తెలిపారు ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి కె.నరసింహ రావు వయో వృద్ధుల కమిటీ మెంబెర్స్ %ుు% అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు , సభ్యులు, జి. విద్య సాగర్ , %ుు%.హమీద్ ఖాన్ ,బోళ్ళు రాంబాబు, గజ్జల కృష్ణా రెడ్డి, ,,కిరణ్మయి ,జావీద్ ఖాన్ , వినోద్ కుమార్ ,సిబ్బంది పాల్గొనారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి!

**జర్పుల సింధుకు రూ. 1.75లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

కూసుమంచి : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం కూసుమంచి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు.ధర్మతండాకు చెందిన జర్పుల సింధు అనారోగ్యంతో బాధపడుతుండగా గతంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక చొరవతో రూ. 1.75 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయం అందించిన ందుకు ఈ సందర్భంగా వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా మంగళితండాకు చెందిన బానోత్ మంగ్యా నాయక్, ధర్మతండాకు చెందిన ధరావత్ రామోజీ నాయక్, చేగొమ్మ గ్రామానికి చెందిన



బొలికొండ శ్రీనివాస్ తల్లి, చిర్రా పెద్ద వెంకన్న మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు.మంగళితండాలో విద్యుత్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ప్రజల కష్టసుఖాల్లో తాను ఎప్పుడూ అండగా ఉంటానని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుంటుందని మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు.

# అన్నదాతలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

## రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట అక్షర కలం**



బుధవారం ఆయన గరిడేపల్లి మండలం ,గడ్డిపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు.స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఒక్క సీజన్లో 150 లక్షల మెట్రిక్ టన్నుల పంట పండించిన రాష్ట్రము తెలంగాణ అని, ప్రభుత్వమే 80 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 25 వేల కోట్ల రూపాయలతో సేకరించటం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఎఫ్ సి ఐ నిబంధనల మేరకు తేమ శాతం 17 రాగానే ధాన్యం కొనుగోలు చేసి 48 నుంచి 72 గంటల్లో రైతుల అకౌంట్లో మద్దతు ధర తో కలిపి బోనస్ డబ్బులు చెల్లించడం జరుగుతున్నదని మంత్రి తెలిపారు.మొంథా తుఫాన్ వల్ల రాష్ట్రంలో అధిక వర్షాలు కురవవడంతో ధాన్యం తడిచిందని, తడిచిన ధాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నదని స్పష్టం చేసారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తేమ కొలిచే మిషన్లు,ప్యాడి డ్రైయర్సు, ప్యాడి క్లీనర్స్,టార్పాలిన్లు లాంటి అన్ని మౌలిక వసతులు కల్పించటం జరిగిందని ,రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో దాన్యం విక్రయించి మద్దతు ధరతో పాటు,500 రూపాయల బోనస్ పొందాలని కోరారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,ఎస్పీ కే. నరసింహ,ఆర్డీవో శ్రీనివాసులు, డి.ఎస్.ఓ మోహన్ బాబు, డిఎం రాము,తహసిల్దార్ కవిత, ఇతర అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు ఉన్నారు.



# వయోవృద్ధులతో ఆప్యాయంగా మెలగాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## ఈనెల 19 వరకు జిల్లా స్థాయిలో వివిధ కార్యక్రమాలు

## పోస్టర్ ఆవిష్కరణ

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ



వయోవృద్ధుల పట్ల ప్రేమ ఆప్యాయతగా మెలగాలని, వారు ఆయురారోగ్యాలతో ఉన్నప్పుడే కుటుంబం సుభిక్షంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం అక్టోబర్ 1 సందర్భంగా వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాంజెండర్స్ సాధికారత శాఖ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు వయోవృద్ధుల వారోత్సవాలను విజయవంతం చేయాలని, వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్ ను బుధవారం ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. నవంబర్ 12 వ తేదీ నుండి 19 వరకు జిల్లా స్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవంబర్ 13న వృద్ధ ఆశ్రమాలలో ఆటల పోటీలు, 14 న వయోవృద్ధుల కోసం ఆరోగ్య పరీక్షలు, 15న సీనియర్ సిటిజన్ హక్కుల పైన మారథాన్ వాక్కు, 17 న, జిల్లా డివిజన్ స్థాయిలో సీనియర్ సిటిజన్ చట్టం 2007 పైన అవగాహన కార్యక్రమాలు, 18 న ప్రజాప్రతినిధులకు అవగాహన కార్యక్రమాలు, 19న జిల్లా స్థాయిలో వయోవృద్ధుల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అనంతరం జిల్లా సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని వయోవృద్ధుల కోసం పనిచేసిన వారి సేవలకు సన్మాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ సంస్థ రాజ్ కుమార్, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సముద్రాల మల్లికార్జున్, కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, దేవేందర్ రెడ్డి, మహిళా శిశువు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, వయోవృద్ధుల ఆశ్రమ కోఆర్డినేటర్ భీమనపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి



చెన్నూరు నవంబర్ 12 అక్షర కలం ప్రతినిధి:-

చెన్నూరు నియోజకవర్గంభీమారం మండలంలోని గొల్లవాగు ప్రాజెక్టులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఉచిత చేప పిల్లలను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం నూరు శాతం రాయితీపై రిజర్వాయర్లు, చెరువులు, వాగులు, గుంటల్లో ఉచితంగా చేప పిల్లలు విడుదల చేస్తుందని,ప్రోటీన్ కావాలంటే చేపలు తినాలని అందులో న్యూట్రిషన్ లభిస్తుందని అన్నారు.గొల్లవాగు ప్రాజెక్టును మా నాన్న కాక వెంకటస్వామి కట్టించారని గుర్తు చేశారు.జూబ్లీహిల్స్ లో మత్స్యకారులు కాంగ్రెక్ పార్టీకి మద్దతు ఇచ్చి, కాంగ్రెస్ పార్టీకి ఓట్లు చేశారని తెలిపారు.చెన్నూరులో మోడల్ ఫిష్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని అందరికోసం భీమారంలో సొసైటీ కోసం భవనాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. మత్స్యకారుల పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లరు.ఫిష్ మార్కెట్ కావాలనివిద్యుత్ లైన్స్,చెరువు పూడిక తీత చెరువులో చెట్లు తొలగించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# పల్లె దవాఖాన ప్రారంభించిన మంత్రి వివేక్



చెన్నూర్ నవంబర్ 12 అక్షర కలం ప్రతినిధి:-

చెన్నూర్ నియోజకవర్గం కోటపల్లి మండలంలోని దేవులవాడ గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సుమారు 20 లక్షల వ్యయంతో భవన నిర్మాణం పూర్తి కాగ బుధవారం కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతి గ్రామంలో ఆరోగ్య సదుపాయాలు అందుబాటులోకి తెస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం మంత్రి మండలంలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.

# ప్రసవాల నిర్వహణలో రాష్ట్రం లోనే నల్గొండ జిల్లా ప్రథమం

## నల్గొండ జిజిహెచ్ లో నెలకు 700 నుండి 800 ప్రసవాలు

## వైకల్యం కలిగిన వారు ఇక ప్రతివారం సర్టిఫికెట్లు పొందవచ్చు

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల జారీ కేంద్రం ప్రారంభం

## ఆసుపత్రికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని వెల్లడి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ





ప్రసవాల నిర్వహణలో నల్గొండ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి రాష్ట్రంలోనే ముందుందని అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 30 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల జారీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉస్మానియా, గాంధీ తర్వాత ఎక్కువగా ప్రసవాలు నిర్వహించే అతిపెద్ద ఆస్పత్రిగా నల్గొండ జిజిహెచ్ పేరుపొందిందని, ప్రతినెల 700 నుండి 800 వరకు ప్రసవాలు చేయడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. గతంలో ఉన్న సదరం శిబిరం కేంద్రంలో ఎలాంటి సౌకర్యాలు ఉండేవి కాదని, సౌకర్యాల లేమితో వైకల్యం కలిగిన వారు అనేక ఇబ్బందులను ఎదుర్కోవడాన్ని దృష్టిలో ఉంచుకొని 30 లక్షల రూపాయల వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించి వికలాంగులకు కొత్త భవనంలో తాగునీరు, టాయిలెట్స్, ర్యాంపు,ఇతర అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. వైకల్యం కలిగిన వారు ఇక ప్రతివారం ఎలాంటి ఇబ్బంది లేకుండా సర్టిఫికెట్లు పొందవచ్చని అన్నారు. ఇప్పటివరకు ధృవపత్రాలు రాని వారికి ధ్రువపత్రాలు జారీ చేయడం జరుగుతుందని, సదరం ధ్రువ పత్రాల ఆధారంగా పెన్షన్ రాని వారికి పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలు ఏ ఇతర ఆస్పత్రిలో లేవని, ఆసుపత్రిలో అన్ని అధునాతన సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇటీవలే బేబీ వార్మ్స్, లాప్రోస్కోపిక్ మిషన్ వంటివి ఏర్పాటు చేయడం జరిగిందని, రెండు, మూడు లక్షల రూపాయల విలువ చేసే ఆపరేషన్లు సైతం ఉచితంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో చేస్తున్నామని, ఇవి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంకా ఆసుపత్రికి అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని, అవసరమైతే ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సహకారం అందిస్తామని చెప్పారు. ప్రసవాల కోసం ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి రావాలని, ఇందుకు ఆశ, అంగన్వాడీ, ఆస్పత్రికి సిబ్బంది, అంబులెన్స్ వాహనాల డ్రైవర్లు, డాక్టర్లు కృషి చేయాలని మంత్రి అన్నారు. వైద్య సేవలలో నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని రాష్ట్రం లోనే నంబర్ వన్ గా నిలపాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ఆర్డిఓ వై.అశోక్ రెడ్డి, జిల్లా ఆస్పత్రి సూపరింటిండెంట్ అరుణ కుమారి, ఆర్ఎంవో, ఇతర అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా యంత్రాంగానికి తీపి కబురు

## న్యూఢిల్లీ లో నిర్వహించనున్న అంతర్జాతీయ సమావేశంలో పాల్గొనేందుకు ఆహ్వానం

## కలెక్టర్ కు మెయిల్ ద్వారా సమాచారం

## హాజరు కానున్న సంబంధిత అధికారులు

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

నల్గొండ జిల్లా యంత్రాంగానికి తీపి కబురు అందింది. న్యూఢిల్లీ లో నిర్వహించనున్న అంతర్జాతీయ సమావేశంలో పాల్గొనేందుకు ఆహ్వానం వచ్చింది. కేంద్ర ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం నుండి కలెక్టర్ కు మెయిల్ ద్వారా ఆహ్వానం అందింది.నల్గొండ ప్రాంతీయ అభివృద్ధికి సైన్స్, టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలను రూపొందించడం ద్వారా విద్యా సంస్థలు, పరిశ్రమలు, స్టాటప్ లు, ప్రభుత్వంతో కలిసి పని చేసే సైన్స్ అండ్ టెక్నాలజీ క్లస్టర్ కు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజరి కార్యాలయం డిసెంబర్ లో న్యూఢిల్లీ లో నిర్వహించనున్న అంతర్జాతీయ సమావేశంలో పాల్గొనేందుకు హాజరు కావలసిందిగా కోరుతూ నల్గొండ జిల్లా యంత్రాంగాన్ని ఆహ్వానించడం జరిగింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కు మంగళవారం ఈ మెయిల్ ద్వారా ఆహ్వానం అందింది. సైన్స్ అండ్ టెక్నాలజీ క్లస్టర్ లో భాగంగా హైదరాబాద్ లోని టి హబ్ లో రీసెర్చ్ ఇన్నోవేషన్ సర్కిల్ క్లస్టర్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ క్లస్టర్ వ్యవసాయం, జీవశాస్త్రం, పర్యావరణ, సాంకేతిక రంగాలలో భాగస్వామ్యదారులను కలిపి స్థిరమైన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. అంతే కాక ఎంఎస్ఎంఈ లకు సాంకేతిక స్వీకరణ, స్టార్టప్ లువిధాన పరిశోధన మొదలైన అంశాలలో సహకారం అందిస్తుంది. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజరి కార్యాలయానికి చెందిన ప్రధాన కార్యాలయం డిసెంబర్ 4, 5 తేదీలలో డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్ న్యూఢిల్లీలో "ఫస్ట్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ సైన్స్ అండ్ టెక్నాలజీ క్లస్టర్స్ మేకింగ్ లైవ్స్ ఈజియర్ త్రో ఎస్ అండ్ టి అనే అంతర్జాతీయ సమావేశాన్ని నిర్వ హిస్తున్నది. ఈ అంతర్జాతీయ సమావేశానికి కేంద్ర సైన్స్ అండ్ టె క్నాలజీ మంత్రి జీతేంద్ర సింగ్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని, అంతేగాక వివిధ దేశాల నుండి ప్రభుత్వాధికారులు, అకాడమిక్ లు, పరిశ్రమల నిపుణులు, ఆవిష్కర్తలు పాల్గొంటారని ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం తెలిపింది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం సైన్స్ అండ్ టెక్నాలజీని సామాజిక సేవల పరిష్కారంలో ఉపయోగించడం, సైన్స్ అండ్ టెక్నాలజీ క్లస్టర్ల ద్వారా అభివృద్ధి చేయబడిన విజయవంతమైన నమూనాలను ప్రదర్శించడం. రాష్ట్రంలో సైన్స్ అండ్ టెక్నాలజీ పర్యావరణాన్ని బలో పేతం చేయడంలో రెవెన్యూ శాఖ ముఖ్య పాత్ర పోసిస్తుండడాన్ని దృష్టిలో ఉంచుకొని నల్గొండ జిల్లా యంత్రాంగాన్ని ఈ సమావేశంలో పాల్గొనాలని ఆహ్వానిస్తున్నట్లు ఆ సందేశంలో పేర్కొనడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం ఆహ్వానం మేరకు డిసెంబర్ 4న న్యూఢిల్లీ లోని డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో నిర్వహించే అంతర్జాతీయ సమావేశంలో పాల్గొనేందుకు జిల్లా యంత్రాంగం తరఫున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు హాజరుకానున్నారు.



# దుబ్బ రూప కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి

అక్షరకలం ప్రతినిధి, నల్గొండ

కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే దుబ్బ రూప అకాల మృతి బాధాకరమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఇటీవల మృతి చెందిన మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్య క్షురాలు దుబ్బ రూప కుటుంబాన్ని బుధవారం మంత్రి పరామర్శించారు. కుటుం బాన్ని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూదుబ్బ రూప కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సేవలో అహర్నిశలు కృషి



చేశారని మంత్రి గుర్తుచేశారు. ఆమె మృతి పార్టీకి, ఆమె కుటుంబానికి తీరనిలోటని పేర్కొన్నారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## . కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

అక్షర కలం, ఆమనగలు : వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకువచ్చి కనీస మద్దతు ధరను పొందాలన్నారు. అదేవిధంగా రైతులు వరి ధాన్యాన్ని తేమ శాతం తక్కువగా ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గీత, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సీఈఓ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు, నిర్వాహకులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955